జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 241 విశాఖపట్నం | సోమవారం 01 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00

## విజయనగరంలో మే 3న పలు అభివృద్ధి పనులకు
# జగన్ శంఖుస్థాపన

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే నెల 3న విజయనగరం, విశాఖ జిల్లాల్లో పర్యటించనున్నారు. విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ మిగులు పనులకు శ్రీకారం చుట్టనున్నారు. విశాఖపట్నం-మధురవాడలో వైజాగ్ ఐటీ టెక్ పార్క్‌కు శంకుస్థాపన చేయనున్నారు.

విజయనగరం జిల్లా షెడ్యూల్

ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10 గంటలకు భోగాపురం మండలం ఎ.రావివలస గ్రామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.25 గంటలకు జీఎంఆర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కు చేరుకుంటారు. ఆ సెంటర్‌ను సందర్శిస్తారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శంకుస్థాపన చేస్తారు. 10.30 గంటలకు భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ మిగులు పనులకు సంబంధించిన శిలా ఫలకాలను ఆవిష్కరిస్తారు. 10.55 గంటలకు సవరవిల్లి వద్ద ఏర్పాటుచేసిన బహిరంగసభ వేదిక వద్దకు చేరుకుంటారు. సభ అనంతరం 1.20 గంటలకు అక్కడి నుంచి విశాఖ పర్యటనకు బయలుదేరుతారు.



విశాఖపట్నం పర్యటన

మధ్యాహ్నం 1.40 గంటలకు విశాఖ మధురవాడ ఐటీ హిల్స్ నెంబర్ 3 వద్ద గల హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. రోడ్డు మార్గంలో బయలుదేరి ఐటీ హిల్స్ నెంబర్ 4లో గల వేదిక వద్దకు 2 గంటలకు చేరుకుంటారు.

2.30-3.00 వైజాగ్ ఐటీ టెక్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గంటారు. అక్కడ ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ సందర్శిస్తారు, అనంతరం పారిశ్రామికవేత్తలతో నిర్వహించే కార్యక్రమంలో సీఎం ప్రసంగిస్తారు.

తర్వాత 3.50 గంటలకు అక్కడినుంచి బయలుదేరి రుషికొండలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసానికి చేరుకుంటారు. అక్కడ ఇటీవల వివాహం చేసుకున్న ఎంపీ కుమారుడు దంపతులను ఆశీర్వదిస్తారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు మధురవాడ హెలిప్యాడ్ నుంచి బయలుదేరి, 5.20 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. సాయంత్రం 5.30 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి 6.45 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.




# మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అరెస్ట్

రాజమండ్రి: జగజ్జనని చిట్‌ఫండ్ మోసాలపై టీడీపీ నేతలు ఆదిరెడ్డి అప్పారావు, వాసులను సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. కాగా, జగజ్జనని చిట్‌ఫండ్ మోసాలపై సీఐడీ విచారణ చేపట్టింది. ఈ క్రమంలో జగజ్జనని చిట్‌ఫండ్స్ డైరెక్టర్లుగా ఉన్న ఆదిరెడ్డి, వాసులను అధికారులు అరెస్ట్ చేశారు. రాజమండ్రిలోని తమ కార్యాలయంలో ఆదిరెడ్డి అప్పారావు, ఆయన తనయుడు వాసులను సీఐడీ అధికారులు విచారిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో సీఐడీ కార్యలయానికి తరలి వస్తున్నారు.




# విశాఖలో జనసేన ఆత్మీయ సమావేశం




విశాఖ : జనసేన ప్యాక్ చైర్మన్ నాదెండ్ల మనోహర్ దసపల్ల హోటల్ వేదిక ఫంక్షన్ హాల్ నందు విశాఖపట్నం నియోజకవర్గ నాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో మొదట పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసినారు. జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ జగనన్న నువ్వే మా నమ్మకం అని స్టికర్ లు అంటించుకుంటున్నారు కానీ క్షేత్ర స్థాయిలో జగన్ననపై నమ్మకం లేదని అన్నారు. ఎవ్వరికీ ఇల్లు ఇవ్వలేదన్నారు. చివరికి ప్రశ్నించే యువతను హింసిస్తున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి దృష్టి పెట్టామని, మేనిఫెస్టోలో ప్రత్యేక స్థానాన్ని ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో వైసీపీకి విముక్తిగా ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని అన్ని రాజకీయ పార్టీలకు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని తెలిపారు. యువతకు భరోసా, ఉపాధి, పెట్టుబడులు కోసం జనసేన కట్టుబడి ఉందని, చంద్రబాబు-పవన్ కళ్యాణ్ ఇదే అంశంపై చర్చించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్ సభ్యులు కోన తాతారావు, పసుపులేటి ఉషా కిరణ్, పంచకర్ల సందీప్, సుందరపు విజయ్ కుమార్, పి.వి.ఎస్.ఎన్. రాజు, మీడియా విభాగం సత్య ప్రసాద్, కార్పొరేటర్ లు పీతల మూర్తి యాదవ్, మూగి శ్రీనివాసరావు, భీశెట్టి వసంత లక్ష్మి, దల్లి గోవిందరెడ్డి, పాడేరు ఇంచార్జి గంగులయ్య మరియు మూగి శ్రీనివాసరావు, పి.శివప్రసాద్ రెడ్డి మరియు 80 మంది పాల్గొన్నారు.

## కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు



విశాఖ: కలకలం సృష్టించిన విశాఖ కిడ్నీ రాకెట్ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఓ వైద్యుడు సహా ఆరుగురు దళారులను అరెస్టు చేశారు. డాక్టర్ పరమేశ్వరరావు, దళారులు కామరాజు, శ్రీను, శేఖర్, ఎలీనా, కొండమ్మ అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఈ ముఠా లక్ష్యంగా చేసుకుందని వెల్లడించారు. ఈ మేరకు విశాఖ సీపీ త్రివిక్రమ్ వర్మ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు."విశాఖపట్నంలోని తిరుమల ఆస్పత్రిలోనే కిడ్నీ ఆపరేషన్లు జరిగాయి. ఇటీవల 2 ఆపరేషన్లు జరిగినట్లు గుర్తించాం. వినరు కుమార్, వాసుపల్లి శ్రీనివాస్‌రావుకు ఆపరేషన్ జరిగింది. కిడ్నీ రాకెట్ కేసులో ఆపరేషన్ చేసిన వైద్యులపై దఅష్టిసారించాం. ఈ ఆపరేషన్లలో ఇద్దరు డాక్టర్లు కీలకంగా వ్యవహరించారు. కిడ్నీ సర్జరీలు చేసిన వారిలో నార్ల వెంకటేశ్వరరావు కీలక సూత్రధారి. ఆయన గతంలో కిడ్నీ రాకెట్ కేసులో జైలు కూడా వెళ్లాడు. ఈ కేసులో మరింత మందిని అరెస్టు చేసే అవకాశముంది. నిందితులపై ఐపీసీ 307, 326, 420 కేసులు పెట్టాం" అని సీపీ తెలిపారు.







# షిర్డీ దర్శనం యథాతథం

(వివరాలు 2లో..)



# షిర్డీ దర్శనం యధాతధం



షిర్డీ: మహారాష్ట్రలోని ప్రఖ్యాత షిర్డీ సాయిబాబా ఆలయం మే 1వ తేదీన, ఆ తర్వాత కూడా తెరిచే ఉంటుందని శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆదివారంనాడు తెలిపింది. సాయిబాబా దర్శనం, పూజలు, నిత్యం జరిగే నాలుగు హారతులు యథాప్రకారం జరుగుతాయని ఆదివారంనాడు ఒక ప్రకటనలో వివరణ ఇచ్చింది. షిర్డీ ఆలయానికి సీఐఎస్ఎఫ్ భద్రత కల్పించాలని మహారాష్ట్ర సర్కార్ చేసిన ప్రతిపాదనపై ఆందోళన వ్యక్తం చేసిన షిర్డీ గ్రామస్థులు మే 1 నుంచి షిర్డీ నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో సాయిబాబా సంస్థాన్ ట్రస్టు తాజా ప్రకటన చేసింది.మే 1వ తేదీన యథాప్రకారం భక్తులకు సాయిబాబా దర్శనం, పూజలు, నిత్యహారతులు కొనసాగుతాయని, శ్రీ సాయి ప్రసాదాలయం, భక్త నివాస్ ప్రాంతాలు, ఆసుపత్రుల్లో సంస్థా కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు యథాప్రకారం కొనసాగుతాయని సంస్థాన్ ట్రస్టు తెలిపింది.

**వివాదంలోకి ఓసారి చూస్తే...**

షిర్డీ సాయిబాబా ఆలయానికి ఉగ్రవాదుల ముప్పు ఉందని మహారాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో సీఐఎస్ఎఫ్ భద్రత కల్పించాలని ఇటీవల నిర్ణయించింది. దీనిపై షిర్డీ గ్రామస్థులు, అఖిలపక్ష నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆలయ భద్రతను సీఐఎస్ఎఫ్‌కు అప్పగిస్తే, స్థానికులు, పర్యాటకులు, ఇతరులపై ఆంక్షలు తీవ్రమవుతాయని, దీంతో తమ ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలు, విమానాశ్రయాలు, మెట్రో రైళ్లకు భద్రత కల్పించే సీఐఎస్ఎఫ్‌ను ఆలయ భద్రతకు కేటాయించడంపై నిలదీస్తున్నారు. ఆలయ భద్రతకు సంబంధించి సీఐఎస్ఎఫ్‌కు తగిన శిక్షణ కానీ, ఎక్విప్‌మెంట్ కానీ లేవని అంటున్నారు. ప్రస్తుతం ఆలయ భద్రతను సంస్థాన్ ట్రస్ట్ చూస్తుండగా, ప్రాంగణం భద్రతను మహారాష్ట్ర పోలీసులు చూసుకుంటున్నారు. ప్రతిరోజూ బాంబు స్క్వాడ్ తనిఖీలు కూడా జరుగుతుంటాయి. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా అహ్మద్‌నగర్-మన్మాడ్ హైవేపై ప్రధాన ఆలయం ఉంది. 4.5 ఎకరాల స్థలంలో ఆలయం ఉండగా, 350 ఎకరాల్లో సంస్థాన్ ట్రస్టు కార్యక్రమాలు నడుస్తున్నాయి. ఛారిటీ స్కూళ్లు, కాలేజీలు, ఐటీఐ, తాగునీటి వసతులు, ఆసుపత్రులను ట్రస్టు నిర్వహిస్తోంది. షిర్డీ జనాభా సుమారు 25,000 మంది కాగా, మతవిశ్వాసాలకు అతీతంగా ప్రతిరోజూ 50,000కు పైగా భక్తులు ఆలయాన్ని దర్శిస్తుంటారు. దేశవిదేశాల్లోని 2 కోట్లకు పైగా భక్తులు ఏటా బాబాను దర్శించుకుంటారు. షిర్డీ సాయి ఆలయానికి సీఐఎస్ఎఫ్ భద్రత వద్దంటూ మే 1వ తేదీ నుంచి షిర్డీ నిరవధిక బంద్‌కు గ్రామస్థులు పిలుపునిచ్చారు. అయితే, ఆలయానికి వచ్చే భక్తులకు భోజన, వసతులు కల్పించనున్నట్టు ప్రకటించారు. అయితే, మార్కెట్లు, రవాణా సౌకర్యాలు బంద్ అవుతాయని తెలిపారు. మే 1న సమావేశమై తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తామని కూడా ప్రకటించారు. షిర్డీ సంస్థాన్ సైతం సంస్థాన్ సేవలు కొనసాగుతాయని, ఆలయం తెరిచే ఉంటుందని ప్రకటించింది. మే 1వ తేదీన మహారాష్ట్ర అవతరణ దినోత్సవం కూడా కావడంలో షిర్డీలో పరిస్థితి ఏవిధంగా ఉండబోతోందనే ఉత్కంఠ భక్తుల్లో నెలకొంది.

# అన్నీ మంచి శకునాలే...

ఈ ఏడాది కూడా సాధారణ వర్షపాతమని భారత వాతావరణ విభాగం (ఐఎండి) తాజాగా తెలియజేసిన సమాచారం అమిత ఆనంద దాయకమైనది. సాధారణం కంటే తక్కువ వర్షపాతం, కరువు పొంచి వున్నాయని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ భయపెట్టిన తర్వాత కొద్ది వ్యవధిలోనే ఐఎండి వెల్లడించిన సమాచారం ఎంతో ఊరట కలిగించింది. వ్యవసాయంలో ఆర్థిక మూలాలున్న భారత దేశంలో వర్షపాతానికి విశేషమైన ప్రాధాన్యమున్నది. అత్యధిక జనాభా (70%) ఇంకా గ్రామాల్లోనే నివసిస్తున్నారు. వారి ప్రధాన జీవనోపాధులు వ్యవసాయం, పాడి పరిశ్రమ, కుల వృత్తులే. ఇవి మూడు ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటాయి. వర్షాలు బాగా పడితే గాని పంటలు పండవు. అవి విశేషంగా పండితే గాని గ్రామీణ ప్రజలు సుఖంగా జీవించజాలరు. వర్షాలు ముఖం చాటేస్తే వలసలు పెరిగి బతుకులు దుర్భరమవుతాయిపట్టణాలు, నగరాల మీద భారం పెరుగుతుంది. ఈ ఏడాది వర్షపాతం ప్రభావం వచ్చే ఏడాదిలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల మీద కూడా వుంటుంది. ప్రజలు సుఖంగా వుంటే ఓటింగ్ శాతం కూడా బాగుంటుంది. అందుచేత ఐఎండి సాధారణ వర్షపాత జోస్యం ఎంతో ఊరట కలిగించింది. 2023 తొలకరిలో సాధారణం కంటే తక్కువ వర్షపాతానికి 40%, సాధారణానికి 25%, వర్షాభావానికి, కరవుకు 20% అవకాశాలున్నాయని స్కైమెట్ జోస్యం చెప్పింది. కాని వచ్చే జూన్ 1 నాటికి కేరళను తాకగల వాయువ్య రుతుపవనాల వల్ల అప్పటి నుంచి సెప్టెంబర్ వరకు సాగే తొలకరిలో సాధారణ వర్షపాతం తథ్యమని ఐఎండి పేర్కొన్నది. అంటే 96% వర్షపాతం వుంటుందని జోస్యం చెప్పింది. ఇది 5% అటు ఇటుగా వుండొచ్చని వివరించింది. తక్కువ తక్కువగా 83.5 సెం.మీ వర్షపాతం తథ్యమని తెలియజేసింది.నాలుగేళ్ళుగా తొలకరి వానలు సంతృప్తికరంగానే వుంటున్నాయి. అత్యధికంగా నీటిని పీల్చివేసే వరి వంటి వంటలు విస్తారంగా పండుతూ వుండడానికి ఇదే కారణం. సాధారణ వర్షపాతం వల్ల సాధారణ ప్రజానీకం పొట్ట పోషించుకోడానికి ఎటువంటి కొరత వుండదు. తయారీ రంగం దారుణంగా దెబ్బతినిపోయింది. ప్రధాని మోడీ ఆర్భాట అట్టహాసంగా తెర లేపిన మేకిన్ ఇండియా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టున్నది. ఎగుమతులు తగ్గిపోయి పాలను సైతం దిగుమతి చేసుకోక తప్పని దుస్థితి తలెత్తింది. 2022-23లో పాడి ఉత్పత్తి ఆశించినంతగా లేకపోడం వల్ల వెన్న, నెయ్యి వంటి పాడి ఉత్పత్తులను దిగుమతి చేసుకోవలసి రావచ్చునని కేంద్రమే తెలియజేసింది. అందుచేత ఈ ఏడాది కూడా సాధారణ వర్షపాతం కురిస్తే దేశం అనేక ఇక్కట్ల నుండి బయపడే అవకాశాలు పెరుగుతాయి. రుజువైన అనేక శాస్త్రీయ పద్ధతుల్లో వాతావరణ పరిస్థితులను పసిగట్టి నిఖార్సయిన జోస్యాలు చెబుతుందనే పేరు గడించుకొన్న ఐఎండి ఈ వేసవి తుది దశకు చేరుకొనే వచ్చే మే నెల ఆఖరి వారంలో వర్షపాతంపై తాజా జోస్యం చెబుతుంది. భారత దేశంలో అత్యంత తక్కువ వర్షపాతం (936.4 మి.మీ.) 2002లో రికార్డు అయింది. అంతకు ముందు 1905లో, 1965లో, 1972లో, ఆ తర్వాత 2009లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. 1917లో అత్యధికంగా 1098.4 మి.మీ వర్షం నమోదైంది. 1961లో అత్యధికంగా 1053.7, 1988లో 1053.5 మి.మీ. వర్షపాతం రికార్డయింది. ఈ ఏడాది ఎల్‌నినో కారణంగా తక్కువ వర్షపాతమో, కరువు పరిస్థితిలో సంభవించవచ్చని స్కైమెట్ చెప్పగా, ఎల్‌నినో పరిస్థితులున్నప్పటికీ 2023లో సాధారణ వర్షపాతం తథ్యమని ఐఎండి అంటున్నది. ఎల్‌నినో సంవత్సరాలన్నీ తక్కువ వర్షపాత సంవత్సరాలు కాబోవని అటువంటి 40 % సంవత్సరాల్లో సాధారణ, అంతకంటే ఎక్కువ వర్షపాతాలు నమోదయ్యాయని ఐఎండి డైరెక్టర్ జనరల్ మొహపాత్ర అంటున్నారు. 1951 2022 మధ్య 15 సంవత్సరాల్లో ఎల్‌నినో పరిస్థితులు సంభవించగా అందులో ఆరేళ్ళు సాధారణ, అంతకంటే ఎక్కువ వర్షపాతాన్ని చవిచూశాయని ఐఎండి విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. అయితే జూలై, ఆ సమీప కాలంలో ఎల్‌నినో పరిస్థితులు వాతావరణంలో ఏర్పడితే ఆ తొలకరి రెండో భాగం (ఆగస్టు సెప్టెంబర్) లో వర్షపాతంపై దాని ప్రభావం వుండవచ్చునని నిపుణులు భావిస్తున్నారు. 193 దేశాలు సభ్యులుగా వున్న ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్లుఎంఒ) లో ఇండియా కూడా వున్నదని అందుచేత దాని జోస్యాన్ని ప్రజలు విశ్వసించాలని ఐఎండి డైరెక్టర్ జనరల్ మొహపాత్ర అంటున్నారు. కాలువల ద్వారా నీరందించే ఇరిగేషన్ సౌకర్యాలు లేని మెట్ట ప్రాంతాలకు వర్షపాతం అతి ముఖ్యమైనది. దేశంలో చాలా ప్రాంతాల్లో ఇరిగేషన్ సౌకర్యం లేని మాట వాస్తవం. అందుచేత ఐఎండి సమాచారం మెట్ట ప్రాంతాల వారికి గొంతులో చల్లని మంచినీరు పోసినంత ఆహ్లాదకరమైనది.

## ఉత్కంఠ పోరులో పంజాబ్ విజయం..
### చివరి బంతికి గెలిపించిన రజా


చెన్నై: నరాలు తెగే మ్యాచ్‌కు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికైంది. చెన్నై సూపర్ కింగ్స్-పంజాబ్ కింగ్ మధ్య జరిగిన ఈ మ్యాచ్ టీ20ల్లోని అసలైన మజాను పంచింది. చివరి బంతి వరకు సాగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. చెన్నై నిర్దేశించిన 201 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన పంజాబ్ చివరి బంతికి మూడు పరుగులు తీసి ఉత్కంఠ విజయాన్ని అందుకుంది. పంజాబ్ విజయానికి చివరి రెండు బంతులకు ఐదు పరుగులు అవసరం కాగా, పథిరన వేసిన ఐదో బంతికి సికిందర్ రజా రెండు పరుగులు చేశాడు. ఇక, చివరి బంతికి మూడు పరుగులు అవసరం. రెండు పరుగులు చేస్తే సూపర్ ఓవర్ అవసరం అవుతుంది. అందరూ సూపర్ ఓవర్‌కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భావించారు. అయితే, రజా మ్యాజిక్ చేశాడు. పథిరన తెలివిగా సంధించిన స్లో బాల్‌ను రజా బలంగా బాదాడు. అది కాస్తా గాల్లోకి లేచి బ్యాక్‌వార్డ్ స్క్వేర్ లెగ్‌లో పడి బౌండరీ వైపుగా దూసుకెళ్లింది. తీక్షణ ఛేజ్ చేసి బంతి బౌండరీకి వెళ్లకుండా అడ్డుకున్నాడు. అయితే, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. బంతిని బాదిన రజా మూడు పరుగులు తీసేశాడు. అంతే.. పంజాబ్ శిబిరంలో సంబరాలు కనిపిస్తే.. చెన్నై శిబిరంలో మౌనం రాజ్యమేలింది. ఈ మ్యాచ్‌లో తొలు బ్యాటింగ్ చేసిన చెన్నై కాన్వే వీరబాదుడుతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 200 పరుగుల భారీ స్కోరు సాధించింది. కాన్వే 52 బంతుల్లో 16 ఫోర్లు, సిక్సర్‌తో 92 పరుగులు చేశాడు. అనంతరం 201 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన పంజాబ్ 6 వికెట్లు కోల్పోయి చివరి బంతికి విజయం సాధించింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ 42 (24 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు), లియామ్ లివింగ్ స్టోన్ 40 (24 బంతుల్లో ఫోర్, 4 సిక్సర్లు), శామ్ కరన్ 29 (20 బంతుల్లో ఫోర్, సిక్సర్), జితేశ్ శర్మ 21 (10 బంతుల్లో 2 ఫోర్లు, సిక్సర్) పరుగులు చేశారు.

## విద్వేష ప్రసంగాలు చేసే వారిపై చర్యలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:దేశంలో మరో ముఖ్యమైన అంశానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలకాదేశాలు ఇచ్చింది. పలు రాష్ట్రాల్లో పెరిగిపోతున్న విద్వేష ప్రసంగాల సంస్కృతికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. విద్వేష ప్రసంగాలు చేసే వారిపై చర్యలు తీసుకునే విషయంలో రాష్ట్రాలు అలసత్వం వహిస్తుండటంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. విద్వేష ప్రసంగాలకు సంబంధించి ఫిర్యాదు అందకున్నా, జాప్యమైనా.. సుమోటోగా కేసులు నమోదు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. లేనిపక్షంలో.. కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని హెచ్చరించింది సుప్రీంకోర్టు.విద్వేషపూరిత ప్రసంగాలు చేయడం దేశ లౌకిక నిర్మాణాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్న సుప్రీం ధర్మాసనం.. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీచేసింది. మతం పేరుతో ఎక్కడికి చేరుకున్నాం.. మతాన్ని ఎక్కడికి తీసుకెళ్లామనే విషయం చాలా విషాదకరమని సుప్రీం ధర్మాసనం గతేడాది అక్టోబరులో చేపట్టిన విచారణలో అభిప్రాయపడింది. విద్వేష ప్రసంగాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు సూచించింది. ఫిర్యాదు వచ్చే వరకు వేచిచూడకుండా వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేసింది. మతాలతో సంబంధం లేకుండా ఈ ఆదేశాలు అమలు చేయాలని.. ఇంతటి తీవ్రమైన సమస్యకు సంబంధించి చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమైతే కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది.ఇక.. విద్వేష ప్రసంగాలు చేసే వారిపై చర్యలు తీసుకునేలా గతంలో మూడు రాష్ట్రాలకు జారీ చేసిన ఆదేశాలను అన్ని రాష్ట్రాలు వర్తింపజేయాలంటూ తాజాగా దాఖలైన పలు పిటిషన్లపై ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే.. గత ఆదేశాల పరిధిని పెంచుతూ.. తాజాగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకూ వర్తిస్తాయని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసింది.

## హెల్త్ బిట్స్- జ్ఞాపకశక్తి మాత్రలు



జ్ఞాపకశక్తి సమస్యలున్న వృద్ధులు పజిల్స్‌ను పరిష్కరించడం ద్వారా మనుషుల్ని గుర్తించే సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని, మెదడు కుంచించుకుపోకుండా కాపాడుకోవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. క్రమంతప్పకుండా మూడు నెలలపాటు ప్రహేళికలను పరిష్కరించిన వారిని, అలా చేయని వారితో పోల్చిచూసి పరిశోధకులు ఈ నిర్ధారణకు వచ్చారు. ఈ ఫలితం 'న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడి సిన్'లో ప్రచురితమైంది. అధ్యయనంలో పాల్గొన్నవారిలో కొంత మందికి 12 వారాలపాటు మెదడుకు పదును పెట్టే ఆటలు ఆడించారు. అదే సమయంలో మిగిలినవారిని ఖాళీగా ఉంచారు. వీరిలో ఆటల్లో పాల్గొన్నవారి మెదడు, ఆడనివారితో పోలిస్తే చురుగ్గా పనిచేసిందట. క్రాస్‌వర్డ్స్ పూర్తిచేయడం అనేది తీవ్రమైన జ్ఞాపకశక్తి సమస్యలు ఎదుర్కొంటున్న వారికి కూడా ప్రయోజనకరంగా ఉంటుందని పరిశోధకులు కనుగొన్నారు. ఓ మోస్తరు సమస్యలు ఉన్నవారికేమో క్రాస్‌వర్డ్స్, ఆటలు రెండూ ఉపయోగకరంగా ఉంటాయట.

**ఆ ఆహారం కాలేయానికి చేటు**

కొవ్వు, చక్కెర అధికంగా ఉండే పాశ్చాత్య రుచులకు, కాలేయ సంబంధ వ్యాధి అయిన నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఏఎఫ్ఎల్‌డీ)కు దగ్గరి సంబంధం ఉందట. ఈ విషయాన్ని మిస్సోరి విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ మెడిసిన్ వెల్లడించింది. దీర్ఘకాలిక కాలేయ వ్యాధులకు మూలకారణం ఎన్ఏఎఫ్ఎల్‌డీ. అనారోగ్యకరమైన ఆహారం పొట్టలోని సూక్ష్మజీవుల మీద దుష్ప్రభావం చూపుతుంది. ఇది కాలేయాన్ని దెబ్బతీసే రోగకారకాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఈ పరిశోధన ఎలుకల మీద నిర్వహించారు. అధిక కొవ్వు, చక్కెర ఉన్న పదార్థాలను ఎలుకలకు పెట్టినప్పుడు.. వాటి పొట్టలో, కాలేయంలో.. ఇన్‌ఫ్లమేషన్, ఫైబ్రోసిస్ (కాలేయం గట్టిపడటం) వృద్ధి చెందించే బ్లాటియా ప్రొడక్టా అనే బ్యాక్టీరియా పెరగుదలకు కారణమైంది. ఇది ఎలుకల్లో నాన్ ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ లేదా ఫ్యాటీ లివర్ డిసీజ్‌కు దారితీసిందట.


**తల్లుల సంరక్షణే ప్రధానం**

వివిధ కారణాల వల్ల ఒంటరిగా మారిన తల్లులు కుటుంబ పోషణకు ఏదో ఒక పని చేయాల్సిన పరిస్థితులు తలెత్తడం సహజం. అయితే, ఈ పరిణామం కౌమారంలో ఉన్న పిల్లల మీద దుష్ప్రభావం చూపుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాదు ఒంటరి తల్లులు రోజంతా ఇంటికి దూరంగా ఉండటం అనేది.. పిల్లల మానసిక ఆరోగ్యాన్నీ ప్రభావితం చేస్తుందని తేలింది. లండన్‌లోని కింగ్స్ కాలేజ్ ఈ అధ్యయనం నిర్వహించింది. ఒంటరి తల్లులు ఉద్యోగానికి వెళ్తే, పిల్లల మీదపడే దుష్ప్రభావాలు స్వల్పమైనవే అయినా, ఆ తీవ్రత మాత్రం ఎక్కువేనని పరిశోధకులు వెల్లడించారు.

## రక్తం తగ్గినప్పుడు..

ప్రతి 120 రోజులకు ఒకసారి మన శరీరంలో రక్తకణాలు పుడుతూ ఉంటాయి. సాధారణంగా శరీర వ్యవస్థకు అవసరమైన రక్తాన్ని దేహమే తయారు చేసుకుంటుంది. కానీ పెద్ద పెద్ద శస్త్ర చికిత్సలు, ప్రమాదాల సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. రోగి రక్తహీనతకు గురవుతాడు. ఈ సమయంలో పోషకాహారం ద్వారా వేగంగా కోలుకోవచ్చు. ఇందుకు ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇనుమును శరీరం శోషించుకోవాలంటే విటమిన్-సి అవసరం. అలాగే ప్రొటీన్స్ కూడా హిమోగ్లోబిన్ తయారీకి ఎంతగానో ఉపయోగపడుతాయి. గాయాలు త్వరగా మానేందుకూ సహకరిస్తాయి. అందుకే బెల్లం, ఎండుద్రాక్ష, ఎండు ఖర్జూర, దానిమ్మలాంటి వాటితో పాటు వివిధ పండ్లను తీసుకోవడం ద్వారా ఐరన్ ఎక్కువగా లభిస్తుంది. విటమిన్-సి కోసం బత్తాయి, దానిమ్మ, నిమ్మరసంలాంటివి తీసుకోవాలి. మాంసాహారులైతే చికెన్, మటన్, లివర్‌లలో ప్రొటీన్ బాగా దొరుకుతుంది. శాకాహారులు ప్రొటీన్ కోసం మొలకెత్తిన గింజలు, పప్పులు, సోయా, పనీర్ తీసుకోవచ్చు. గాయాలుఉన్నప్పుడు పప్పులు తింటే చీము వస్తుందన్నది అపోహ మాత్రమే. పైగా వీటిలోని ప్రొటీన్లు గాయాల్ని త్వరగా మాన్పేందుకు తోడ్పడతాయి.

## ఫ్రెంచ్ ఫ్రైస్ తింటే ఆందోళన!



బీజింగ్, ఏప్రిల్ 28: ఫ్రెంచ్ ఫ్రైస్ తినేవారు నిరాశ, నిస్పృహ, ఆందోళనకు గురవుతున్నట్టు తాజా అధ్యయనంలో వెల్లడైంది. చైనాకు చెందిన పరిశోధకులు ఈ అధ్యయన ఫలితాన్ని వెలువరించారు. దీన్ని అమెరికాకు చెందిన ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్స్ (పీఎన్ఏఎస్) జర్నల్‌లో ప్రచురించారు. 1,40,728 మందిపై పదకొండేండ్ల పాటు ఈ పరిశోధన కొనసాగింది. ఫ్రెంచ్ ఫ్రైస్ తిన్నవారు తినని వారితో పోలిస్తే 12 శాతం అధికంగా ఆందోళనకు గురయ్యే అవకాశం ఉన్నట్టు ఇందులో తేలింది. నిరాశ, నిస్పృహకు 7 శాతం అధికంగా లోనయ్యే ఆస్కారం ఉన్నట్టు వివరించారు. వేయించిన పదార్థాలు తింటున్న వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారా లేక మానసిక ఆందోళనకు గురైనవారు వేయించిన పదార్థాలకు ఆకర్షితులవుతున్నారా? అనేది తెలియాల్సి ఉంది.

## బహిరంగ సభను జయప్రదం చేయండి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 30 (ప్రజా పాలన ప్రతినిధి) కేంద్రం లో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలలో చైతన్యం నింపేందుకు సిపిఎం, సిపిఐ వామపక్షాల దేశ వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 14 నుండి 30 వ తేదీ వరకు చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమం ముగింపు సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఆదివారం బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు సిపిఎం, సిపిఐ పట్టణ కార్యదర్శిలు షేక్ సిలార్ మసూద్, వైదన వెంకట్ శనివారం తెలిపారు. స్థానిక పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రచారభేరి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. మోడీ ప్రభుత్వం దేశానికి ప్రజలకు చేస్తున్న ద్రోహాలను, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దోచిపెట్టడాన్ని మోడీ మోసాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచార భేరి ద్వారా వివరించామన్నారు. ప్రచార ముగింపు బహిరంగ సభలో సిపిఎం, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శిలు గుంటూరు విజయ్ కుమార్, మారుతివరప్రసాద్ తదితరులు పాల్గొని మోడీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రసంగిస్తారని నియోజకవర్గ ప్రజలు సిపిఎం, సిపిఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ కార్యదర్శి మేడం ఆంజనేయులు సయ్యద్ హుస్సేన్ మస్తాన్వలి లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

కారంపూడి...ఏప్రిల్30...ప్రజాపాలన...



ప్రతినిధి...: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఉదయం 5 గంటల నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహమునకు 11 విశేష ద్రవ్యములతో అభిషేకములు మరియు 41 రోజులపాటు అమ్మవారు కి మహిళా భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించి వీర బ్రాహ్మణులచే కలిశం ప్రదక్షిణ చేశారు ఒక లక్ష 11 పుష్పాలతో పుష్పార్చన మధ్యాహ్నం మండల ఆర్యవైశ్యులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారును గ్రామోత్సవం లో మేళతాళాలతో కనిక తప్పట్లతో ఊరేగింపు సాగింది మహిళ భక్తులచే దాండియా ప్రజలలో విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు దేవస్థానం అధ్యక్షులు చిత్రాల వెంకట కోటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వైయస్సార్ పార్టీ అధ్యక్షులుగా చిలువేరు పద్మ ను నియమించిన ప్రభుత్వవిప్ ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 30 ప్రజా పాలన ప్రతినిది: పట్ట ణంలోఉదయభాను స్వగృహంలో వత్సవాయి మండ లం వత్సవాయి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహి ళా అధ్యక్షురాలుగా చిలువేరు పద్మని ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర ప్రభుత్వ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని వారికి అందజే శారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు యేసు పోగు దేవమణి,గ్రామపార్టీ అధ్యక్షులు రంగిశెట్టి ము త్తయ్య, వత్సవాయి మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర రెడ్డి,మాజీ సర్పంచ్ గుత్తా శంకర్రావు,ఉ పస ర్పంచ్ చింతల ఏడుకొండలు,మండల వైస్ ఎంపీపీ కొ లికపోగు వెంకటేశ్వర్లు,బత్తుల జానకి రామయ్య పాల్గొన్నారు.

## సి.ఎస్.ఐ చర్చి వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు ఏప్రిల్ 30 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని కోనాయపాలెం గ్రామంలో గల సి.ఎస్.ఐ చ ర్చి 12 వ వార్షికోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు డాక్ట ర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని, దైవజ నులకు సంఘస్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపా రు అనంతరం వారితో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వ హించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ నాయకులు బుగ్గినేని సురేష్, కమతం నర్సి రెడ్డి, గంగవరపు నరసింహారావు, బ్యాంకు ప్రసాద్, కో ఆష్షన్ దాసు, ప్రభుజీ తదితరులు పాల్గొన్నారు

# జగనన్నకు మద్దతిచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు: ఒమ్మి రఘురామ్

### మహా పీపుల్స్ సర్వేలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రవ్యాప్తంగా చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా మా నమ్మకం నువ్వే జగన్ – జగన్ననే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7 వ తారీఖు నుండి 29 వ తారీఖు వరకు జరిగిన ప్రజా మద్దతు కార్యక్రమంలో 1.45 కోట్ల కుటుంబాలను కలవగా, 1.16 కోట్ల కుటుంబాలు జగనన్నకు మద్దతిచ్చాయని, అందులో 1.10 కోట్ల కుటుంబాలు వారి ఫోన్ నుండి మిస్డ్ కాల్స్ ఇచ్చి ప్రోత్సహించారని మద్దతిచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఈరోజు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ మహా యజ్ఞంలో 7 లక్షల మంది పార్టీ శ్రేణులు పాలు పంచుకొన్నారని వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.జగ్గంపేట నియోజకవర్గంలో 98984 కుటుంబాలకు గాను, సుమారు 85000 కుటుంబాలను కలవడం జరిగిందని సుమారు 53000 కుటుంబాలు మద్దతిచ్చాయని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, నియోజకవర్గంలో 4 వేల కు పైగా పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయని వారికి శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గారి తరపున ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తను కూడా నేరుగా పాల్గొన్నానని, ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని, లబ్ధిదారులు చాలా సంతోషంగా వారికి వచ్చిన పథకాల గురించి తెలియజేశారని, మాకు మేలు చేస్తున్న జగన్ గారికి కాక మరొకరికి ఎందుకు మద్దతిస్తామని స్వచ్ఛందంగా మద్దతు తెలియజేశారన్నారు, చంద్రబాబు ప్రభుత్వంలో జన్మ భూమి కమిటీలు చేసిన అవినీతి, చూపించిన పక్షపాత ధోరణీ ప్రజలు గుర్తుచేసుకున్నారన్నారు, చంద్రబాబు హయాంలో వారి కార్యకర్తలకు మాత్రమే మేలు జరిగిందని, ఈరోజు జగనన్న కార్యకర్తలు ప్రజల మేలు కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్నారని, పార్టీకి బలం నిస్వార్థ కార్యకర్తలు, నాయకులే అని కొనియాడారు, వారి సేవలు పార్టీ ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుంది అన్నారు. ప్రతిపక్షాలు పగటి కలలు కంటున్నాయని, 2024లో మరల జగన్ కు ప్రజలు పట్టం కట్టడం ఖాయమన్నారు, కుల, మత, ప్రాంత, పార్టీల కతీతంగా పాలన జరుగుతూ సామాజిక న్యాయానికి జగన్ పెద్ద పీట వేశారన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో 2024లో వై యస్ ఆర్ జెండా ఎగరేసి హ్యాట్రిక్ సాధించి జగనన్నకు కానుక ఇస్తామన్నారు.

## తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంపట్ల హర్షం వ్యక్తం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి.) తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయ సముదాయానికి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం ఎంతైనా సమంజసం అని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు ఆంధ్ర ఎమ్మార్పీఎస్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు."రాష్ట్ర ప్రధాన పరిపాలనా ప్రధాన కార్యాలయ సచివాలయానికి భారతదేశ సామాజిక తత్వవేత్త మరియు అత్యున్నత మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకే కాక యావత్ ప్రజలందరికీ గర్వకారణం .ఈ నిర్ణయం భారతదేశానికి ఆదర్శప్రాయమైనది.భారతదేశ ప్రజలందరికీ అన్ని రంగాలలో సమాన గౌరవం లభించాలనే అంబేద్కర్ దార్శనికతను ప్రతి ఒక్కరూ పాటించాలి.తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్ హోదా సాధించడం వెనుక అంబేద్కర్ ఆశయాలు ఇమిడి ఉన్నాయి. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 వల్ల 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారమైంది." బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేయడం ద్వారా మహిళా సంఘాలతో పాటు పేద అగ్రవర్ణ ప్రజలు, అంబేద్కర్ కలలు కన్న భారతదేశం భిన్నత్వంతో కూడిన అద్వితీయ ప్రజాస్వామిక లక్షణాన్ని కలిగి ఉంది, సమాఖ్య స్ఫూర్తిని అమలు చేయడం ద్వారానే అన్ని వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు లభిస్తాయని అంబేద్కర్ స్ఫూర్తి మనకు మార్గనిర్దేశం చేస్తుంది. కుల, మత, ప్రాంత వివక్ష లేకుండా భారతదేశ ప్రజలను సమానంగా గౌరవించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే అసలైన భారతీయత.. అప్పుడే నిజమైన భారతదేశం ఆవిష్కృతమవుతుంది. అంబేద్కర్ ఆశయాలు, ఆశయాల సాధనలో తెలంగాణ రాష్ట్రంతో ఆంధ్రప్రదేశ్లో కూడా కృషి కొనసాగుతుందని, అన్ని రంగాల్లో విజన్తో ముందుకు సాగుతూ గతంలో నూతనం గా ఏర్పడిన జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టడం ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచిన. మన ఆంధ్ర రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాం. ఢిల్లీలోని భారత నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలనీ డిమాండ్ చేస్తున్నాం త్వరలోనే భారత కరెన్సీ పై అంబేద్కర్ చిత్ర పటాన్ని ముద్రించాలనే అంశంపై తెలంగాణ రాష్ట్ర ముఖయమంత్రి కెసిఆర్ గారిని కల్వబోతున్నట్లు ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు కాల్వ రవి తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర సచివాలయం కి అంబేద్కర్ పేరు పెట్టినట్టు అన్ని రాష్ట్ర సచివాలయాలకు అంబేద్కర్ పేరు పెట్టాలని కాల్వ రవి డిమాండ్ చేశారు.

## నరసరావుపేటలో ఆంధ్రప్రదేశ్ తొలి శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు జయంతి ఉత్సవాలు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేటలో డాక్టర్ కోడెల శివ ప్రసాద్ రావు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.....డాక్టర్ కోడెల శివ ప్రసాద్ రావు జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ..భావి తరాలకు,యువకులకు కోడెల గొప్పతనాన్ని తెలియజేయడానికి డా.చదలవాడ అరవింద బాబు ముందు ఉంటానన్నారు.1982 లో నందమూరి తారక రామారావు టీడీపీ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఎన్టీఆర్ కు కుడి భుజంగా ఉంటూ ఐదు సార్లు నరసరావుపేట శాసనసభ్యులుగా,ఒకసారి సత్తెనపల్లి శాసనసభ్యులుగా గెలుపొందారని డా.చదలవాడ పేర్కొన్నారు.40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఎన్నో మంత్రిత్వ శాఖలు నిర్వహించి, నిర్వహించిన పదవులకు వన్నె తెచ్చారని డా.చదలవాడ కొనియాడారు.నరసరావుపేట అభివృద్ధి అంటే డాక్టర్ కోడెల గుర్తుకొస్తారని నరసరావుపేట అభివృద్ధికి కోడెల చెరగని గుర్తులు వేశారని టౌన్ హాల్, షాది ఖానా,కోడెల శివప్రసాదరావు స్టేడియం,పేదలకు ఇంటి పట్టాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు.పేదవారి బతుకులకు ఇంటి పట్టాలు,సంక్షేమ పథకాలతో పేదవారి ఆరాధ్య దైవం అయ్యారని తెలిపారు.నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతిగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అలాంటి గొప్ప వ్యక్తి నరసరావుపేట శాసనసభ్యులుగా ఉన్న కాలంలో నేను నరసరావుపేటలో నివసించినందుకు గర్వపడుతున్నానన్నారు.గొప్ప వ్యక్తిత్వం ఉన్న డాక్టర్ కోడెల శివప్రసాదరావును గౌరవించడం మనందరి బాధ్యత అన్నారు.కోడెల శివప్రసాదరావు చనిపోయి ఉండొచ్చు కానీ ఆయన నరసరావుపేటకు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు.



## గడప గడపకు ఘన స్వాగతం..: గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 30 (ప్రజా పాలన ప్రతినిధి.): రాజకీయాలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేశామని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాసరడ్డి అన్నారు. పట్టణంలోనే 12వ వార్డు ప్రకాష్ నగర్ లోని వైట్ హౌస్, లైట్ హౌస్ నుండి ప్రారంభించారు, ప్రభుత్వం ద్వారా ఈ సచివాలయం పరిధిలోని ప్రజలకు చేకూరిన లబ్ది మొత్తం 9,73,06,980/- రూపాయలు. నేడు గడపబిగడపకుబిమన ప్రభుత్వం కార్యక్రమంలోని భాగంగా సచివాలయం పరిధిలోని 128వ రోజు ప్రజలను నేరుగా కలిసిననరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .ఈ సందర్భంగా శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గడప గడపకూ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందయా లేదా అంటూ ఆరా తీశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గడపకు వెళ్తామన్నారు.గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రతి కుటుంబంతోనూ మనసు విప్పి మాట్లాడడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడగడం జరుగుతుందన్నారు. నవరత్నాలలో భాగంగా కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను అమలు చేశామని, శాచ్యురేషన్ మోడ్లో పథకాలను అందించామన్నారు.గడపబిగడపకుబిమన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొంటూ జగనన్నకు మద్దతు పలుకుతున్నారని, మరో 30 – 40 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగేలా తామంతా కృషి చేస్తామన్నారు రాష్ట్రంలో ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు.సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ఇన్చార్జిలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, గృహసారధులు, సచివాలయం కన్వీనర్లు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, వివిధ శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు:రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 30 ప్రజా పాలన ప్రతినిధి:ఆదివా రం ఆర్టీసీ కాలనీ నందు ఎంపీ లార్డ్స్ 70 లక్షల నిధు లతో నిర్మించనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణ పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, సా మినేని ఉదయభాను వారి తనయులు నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బా బు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉదయ భా ను మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిలో భాగం గా నియోజకవర్గ అభివృద్ధికి తాము శక్తి వంచన లే కుండా కృషి చేస్తున్నామని అన్నారు,పట్టణ అభివృ ద్ధిలో భాగంగా ఇప్పటికే చిల్లకల్లు రోడ్డు నందు టిటిడి కళ్యాణ మండపనికి సుమారు 3 కోట్ల రూపాయలతో నిర్మించడం జరుగుతుందని,అదేవిధంగా కోదాడ రో డ్డు నందు 74 సెంట్లు జిల్లా పరిషత్ స్థలంలో షాది ఖా నా ఏర్పాటు,నేడు 70 లక్షల రూపాయలతో స్కిల్ డె వలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు.ఈ మూడింటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు అధికారంలోకి వచ్చిన తా ము ఈ నాలుగేళ్లలో ఉక్కు కళ వేదిక పూర్తిచేయడం ,ధనం బోర్డు నందు త్రాగునీరు మౌలిక సదుపాయలు ఏర్పాటు చేయడం,టిటిడి కళ్యాణ మండపానికి ఇ టీవల కాలంలో నిధులను సమకూర్చి పనులను ప్రా రంభించడం జరిగిందని ఈ సందర్భంగాతెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘ వేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ అధ్యక్షు లు ఆకుల శ్రీకాంత్ బాజీ,కౌన్సిలర్స్ పూసల పుల్లారా వు ,చిరంజీవి, తిరుమల రావు,తాళ్లూరు వెంకటేశ్వ ర్లు,పంచాయతీరాజ్ డి ఈ కృష్ణ కుమార్, ఏఈ శ్రీనివా స్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంకు నూతన కార్య నిర్వహణాధికారిగా రమేష్ నాయుడు పదవీ బాధ్యతలు



పెనుగంచిప్రోలు ఏప్రిల్ 30 ప్రజా పాలన ప్రతినిధి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుప తమ్మ అమ్మవారి దేవస్థానం నూతన కార్యనిర్వహణ అధికారిగా రమేష్ నాయుడు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు, వీరు విశాఖపట్నంలోని కనకమహాలక్ష్మి దేవస్థానం నుంచి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థా నంకు బదిలీ అయ్యారు వీరికి దేవస్థానం అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో దేవ స్థాన సిబ్బంది పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 01, మే 2023

# నమ్మకమా.. అమ్మకమా?

'రాష్ట్రంలో నువ్వే మా నమ్మకం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లకు స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని చూస్తున్నాం. అది ప్రభుత్వం చేయిస్తున్న కార్యక్రమమా, లేక అధికార పార్టీ చేయిస్తున్న కార్యక్రమమా అనే మీమాంస ఉన్నా సమాధానం మాత్రం ఎవరూ చెప్పడం లేదు. ప్రభుత్వ రాజముద్ర లేకుండా చేస్తున్నందున అది ప్రభుత్వ కార్యక్రమం కాదని భావించాలి. పార్టీ కార్యక్రమం అయితే, ప్రభుత్వం నుండి వేతనాలు పొందుతున్న వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొనడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం. నువ్వే మా నమ్మకం పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉన్న స్టిక్కర్లు ఇంటింటికీ అంటిస్తున్నారు. అంటే జగన్మోహన్ రెడ్డే మా నమ్మకం అని సదరు కుటుంబం చెబుతున్నట్లు. ఇక్కడ సందేహం ఏమిటంటే, రాష్ట్రంలోని ప్రజలంతా నమ్మకం అని చెప్పుకునేంతలా జగన్మోహన్ రెడ్డి ఏం చేశారు? పోనీ ప్రజల్నిగానీ, వ్యవస్థల్నిగానీ ఆయన ఎప్పుడైనా నమ్మారా అంటే ప్రశ్నార్ధకమే. గత కొద్దికాలంగా ప్రజల్లో నలుగుతున్న కొన్ని అంశాలను పరిశీలిస్తే, వివేకానందరెడ్డి హత్య కేసులో ఏపీ పోలీసులపై తనకు నమ్మకం లేదని జగన్మోహన్ రెడ్డి తొలుత సీబీఐ విచారణ కావాలన్నారు. అధికారంలోకి వచ్చాక వద్దన్నారు. తర్వాత ఏకంగా సీబీఐ అధికారులపైనే కేసు పెట్టారు. అనంతరం సీబీఐ సరిగా విచారణ చేయడం లేదని, విచారణపై నమ్మకం లేదని కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. విశాఖపట్నం 'కోడికత్తి' ఘటనలోనూ ఏపీ పోలీసులపై నమ్మకం లేదన్నారు. ఏపీలోని వైద్యులపై నమ్మకం లేదన్నారు. ఎన్ఐఏ కోర్టుకు హాజరవకుండా, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌పై నమ్మకం లేదంటూ బైపాస్‌లో పిటిషన్ వేశారు. పంచాయతీ వ్యవస్థపై నమ్మకం లేకుండా, సమాంతరంగా గ్రామ వార్డు సచివాలయాలు, వాలంటీర్లను తెచ్చి పంచాయతీ వ్యవస్థను నీరుగార్చారు. రేషన్ డీలర్ వ్యవస్థకు సమాంతరంగా వాహనాలు తెచ్చి వారిపై నమ్మకం లేదన్నట్లు వ్యవహరించారు. పంచాయతీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నాటి ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా తీవ్ర వ్యాఖ్యలు చేయడమే కాకుండా ఎన్నికల వ్యవస్థపై నమ్మకం లేదని కోర్టుకు వెళ్లారు. ఆ కేసు విచారించిన న్యాయస్థానాలపై కూడా నమ్మకం లేదంటూ అక్కసు వెళ్లగక్కారు. శాసనమండలి అనేదే వృథా వ్యవస్థ అన్నారు. మండలి ఛైర్మన్‌ను చట్టసభల సాక్షిగా దూషించి శాసన వ్యవస్థపై నమ్మకం లేదంటూ రచ్చ చేశారు. చీఫ్ సెక్రటరీగా ఉన్న ఎల్.వి.సుబ్రహ్మణ్యంపై నమ్మకం లేదని ఆయన్ని అప్రాధాన్యమైన పోస్టుకు బదిలీ చేసి అవమానకర రీతిలో సాగనంపారు. ఇక డీజీపీగా ఉన్న గౌతం సవాంగ్‌ను కూడా అదే రీతిలో అవమానించారు. విశాఖలోని రుషికొండలో అక్రమ తవ్వకాలు జరిగాయని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీంకోర్టులో కేసులు నడుస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం రుషికొండలో అక్రమాలపై అధ్యయనం చేసిన కమిటీపైనా తమకు నమ్మకం లేదన్నారు. తల్లిపై నమ్మకం లేదు. చెల్లినీ నమ్మలేదు. అందుకే అధికారంలోకి రాగానే చెల్లిని ఇంట్లో నుండి గెంటేశారు. తల్లిని పార్టీ పదవి నుండి తొలగించి నమ్మకం లేదని నిరూపించుకున్నారు. మరో చెల్లి, సునీతా రెడ్డి ఏకంగా తన అన్న జగన్ రెడ్డి ప్రభుత్వంపై నమ్మకం లేదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణకు ఆదేశాలు తెచ్చుకుంది. తండ్రిపై నమ్మకం లేదు. ఎన్నికలకు ముందు వరకు తండ్రి ఫోటోను అన్ని చోట్లా వాడుకుని అధికారంలోకి వచ్చాక పీకి పక్కన పడేశారు. తాజాగా జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలు ఓడిపోవడంతో గ్రాడ్యుయేట్లు నమ్మకద్రోహం చేశారు అనేలా ప్రభుత్వ సలహాదారు సజ్జల వ్యాఖ్యానించి వారిపై తమ అపనమ్మకాన్ని బయటపెట్టారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలపై నమ్మకం లేక వారిపై సామంత రాజుల్లా ఐదుగురు రెడ్లను నియమించి పెత్తనం చెలాయిస్తున్నారు. మంత్రులకు షాడో మంత్రుల్ని నియమించారు. వారి ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అప్పుల్ని కూడా కాగ్‌కు సమర్పించకుండా నివేదిక అందించే సంస్థల్ని మోసం చేస్తున్నారు. ఎన్టీఆర్‌పై గౌరవం లేకుండా యూనివర్శిటీకి ఉన్న ఎన్టీఆర్ పేరు తొలగించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరుతో ఉన్న విదేశీ విద్య పథకానికి ఆయన పేరు తొలగించి, తమ పేరు పెట్టుకుని అవమానించారు. మీడియాకు కులం ఆపాదించి అవమానిస్తున్నారు. వార్తలు నిక్కచ్చిగా ఇవ్వడానికి వీల్లేకుండా జీఓ నెం.2430 తెచ్చి అణగదొక్కే ప్రయత్నం చేశారు. జీఓ నెం.1 తెచ్చి రోడ్డెక్కితే అరెస్టులు చేస్తామంటూ ప్రజల్ని నియంత్రించేందుకు ప్రయత్నించారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదు. ప్రజలపై నమ్మకం లేదు. కానీ నువ్వే మా నమ్మకం అంటూ స్టిక్కర్లు అంటించుకుంటున్నారు. తాను ఎవర్నీ నమ్మను కానీ, తనను మాత్రం అందరూ నమ్మాలి అనేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వరప్రదాయిని అయిన పోలవరం ప్రాజెక్టును అటకెక్కించారు. ఇదీ మన రాజధాని అని చెప్పుకోలేని దుస్థితి కల్పించారు. రూ.మూడువేల పెన్షన్ హామీపై మడమ తిప్పి వృద్ధులు, వికలాంగులు, వితంతువుల్ని మోసం చేశారు. ధరల స్థిరీకరణ నిధి, రైతులకు ఉచిత విద్యుత్ వంటి ఎన్నో హామీలిచ్చి ఒక్కటి కూడా అమలు చేయకుండా నమ్మించి వంచించారు. నిషేధాన్ని పక్కన పెట్టి మద్యంపైనే అప్పులు తెచ్చే పరిస్థితికి వచ్చారు. బిల్డ్ ఏపీ పేరుతో రాష్ట్రంలోని విలువైన భూముల్ని అమ్మకానికి పెట్టారు. ఇసుక, విద్యుత్ వంటి అన్ని వ్యవస్థలపైనా అప్పులు తెచ్చారు. ఇలా రాష్ట్రాన్ని అమ్మేస్తూ, రాష్ట్ర ప్రజల్ని అమ్మేస్తూ ఇంకా నమ్మకం అంటూ చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అమ్మకానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న జగన్మోహన్ రెడ్డి తాను అందరికీ నమ్మకం అంటూ ప్రతి ఇంటి గడపకూ స్టిక్కర్లు అంటించుకునేందుకు సిద్ధపడినందుకు ఏ విధంగా సత్కరించాలో ప్రజలే నిర్ణయించుకోవాలి.

## కార్మికుల సంక్షేమం కాలరాస్తున్న ప్రభుత్వాలు

# కార్మికుల జీవితాల్లో వెలుగునిండేనా ?

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ పాలన కాలంలో, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఎన్నో కార్మిక చట్టాలు చేశారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల్లో ఎన్నో ప్రకరణలు కార్మికుల సంక్షేమం గురించి తెలుపుతున్నాయి. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అంతస్తులో, అవకాశాల్లో సమానత్వాన్ని చేకూర్చడానికి, వారందరిలో వ్యక్తి గౌరవాన్ని పెంపొందించాలి అనే కోణంలో చట్టాల రూపకల్పన చేశారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా కార్మికుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత కాదన్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ప్రాథమిక హక్కులు కార్మికుల సంక్షేమం చట్టం ముందు అందరూ సమానులే, చట్టం ముందు సమానత్వాన్ని, చట్టం వల్ల సమాన రక్షణ భారత భూభాగంలోని ఏ వ్యక్తికీ నిరాకరించారు. పౌరులను జాతి, మత, కుల, లింగ, పుట్టుక, వారసత్వ, స్థిరనివాస ప్రాతిపదికన వివక్ష చూపరాదు. సంఘాలు, సంస్థలు స్థాపించుకోవడం, ప్రతి వ్యక్తి సర్వతోముఖాభివృద్ధి, ఉన్నతిని సాధించడానికి, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో తగిన సహకారం అందించడానికి, అవసరమైన సంఘాలు, సహకార సంఘాలు, సంస్థలు స్థాపించుకోవచ్చు. కర్మాగారాలు మొదలైన వాటిలో బాలకార్మిక వ్యవస్థ నిషేధం అని చెప్తున్నా 14 ఏండ్ల లోపు బాలబాలికలకు గనులు, పేలుడు పదార్థాల తయారీ వంటి ప్రమాదకర చోట్ల పని చేయించడం సాధారణమైనది. వ్యక్తుల మధ్య ఆదాయ అసమానతలు, హోదాల్లో అంతరాలు, వివిధ వృత్తులు, వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వ్యక్తుల మధ్య ఉన్న ఆర్థిక, పని, ఉద్యోగ అవకాశాల్లోని అసమానతలు తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేయాలి కానీ ఈ ప్రకరణలు ఎక్కడా అమలు కావడం లేదు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చూడటం ప్రభుత్వ విధి కానీ అంతకు విరుద్ధంగా సంపదను కొద్దిమందికి ఇవ్వడంలో ప్రభుత్వం మునిగి ఉంది. కార్మిక సంక్షేమం అనేది జనాభాను తయారు చేసే పనిలో సింహభాగం పురోగతికి జాతీయ ప్రాజెక్టుల యొక్క నిజమైన భాగాలలో ఒకటి. 'పని సంక్షేమం' అనే పదం అనూహ్యంగా అనువర్తించదగినది సుదూరమైనది. కార్మిక సంక్షేమం అనేది సాంఘిక సంక్షేమం యొక్క భాగం, సహేతుకంగా కార్యాచరణ. ఇది విస్తృత క్షేత్రాన్ని కవర్




చేస్తుంది శ్రేయస్సు ఆనందం, నెరవేర్పు, రక్షణ మానవ అభివృద్ధి మెరుగుదల యొక్క స్థితిని సూచిస్తుంది. నిపుణుడి జీవిత పురోగమనం కోసం ప్రభుత్వం వివిధ ప్రమాణాలు నియంత్రణలను రూపొందించింది. సంక్షేమ రాష్ట్రం యొక్క పరిపూర్ణత పని సంక్షేమ హేతుబద్ధతకు కొత్త కొలతలను జోడించింది. మారుతున్న పరిస్థితి ప్రత్యేక సామర్థ్యాలు, జ్ఞానం మొదలైన వాటికి సంబంధించిన పని కోసం కొత్త ఇబ్బందులను ఎదుర్కొంటుంది. స్వేచ్ఛా సంస్థ నేపథ్యంలో పారిశ్రామికీకరణ కారణంగా అభివృద్ధి చెందిన సామాజిక సమస్యల దృష్ట్యా ఈ సంక్షేమ విధానం కీలకంగా మారింది. వారి సామాజిక సమస్యకు వ్యతిరేకంగా, వివిధ మెకానికల్ యూనిట్లలోని ప్రతినిధుల ప్రయోజనానికి అనేక సామాజిక సంక్షేమ సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఆధునిక పనిలో ఇటువంటి సంక్షేమ చర్యలకు అవసరమైన దేశాలను సృష్టించడం మరియు అదనంగా సృష్టించడం వంటి విషయాలలో గుర్తింపుపై విస్తృత శ్రద్ధ ఉంది. ఆర్థిక పురోగతి పారిశ్రామికీకరణ కు సంబంధించి పని సంక్షేమం యొక్క ప్రాముఖ్యత క్రమంగా గ్రహించబడింది. వివిధ దేశాలలోని నిపుణులతో పోలిస్తే భారతీయ కార్మికులు చాలా వరకు తక్కువ ఉత్పాదకత కలిగి ఉంటారు. ఎక్కువ పని గంటలు, తక్కువ వేతనాలు పేద జీవన పరిస్థితుల కారణంగా ఇది వ్యక్తీకరించబడింది. ప్లాంట్‌లలో ఇచ్చిన శ్రేయస్సు భద్రతా చర్యలు కూడా నాసిరకంగా ఉన్నాయి. పర్యావరణ మార్పులు, అజ్ఞానం, రోజువారీ సౌకర్యాల కోసం తక్కువ నిరీక్షణ వంటివి కూడా ప్రభావాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేయవచ్చు, అయినప్పటికీ పేలవమైన పని పరిస్థితులు ప్రాథమిక కారణాలుగా ఉన్నాయి. తయారీ కర్మాగారంలో పని పరిస్థితి నిపుణుల యొక్క విస్తృత ప్రభావానికి ఉపయోగపడదు. అవాంఛనీయ వాతావరణంలో కార్మికులు కష్టపడి పని చేస్తున్నారు. ఇన్ని చట్టాలు వచ్చినా కార్మికుల సంక్షేమం అందని ద్రాక్షగా ఉంది. తొంభయ్ ఐదు శాతం అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారు. రవాణా రంగం, వ్యవసాయ రంగం, పెట్రోల్ బంకులు, లెత్ టింకరింగ్ వెల్డింగ్ ప్లంబింగ్ ఎలెక్ట్రిషియన్, మోటార్ మెకానిక్లకు కార్మిక చట్టాలు పనిగంటలు వర్తించవు. భద్రతా చర్యలు అసంపూర్తిగా ఉంటున్నాయి. రహదారి రవాణా రంగం దేశ ప్రగతికి అత్యంత ముఖ్యమైనది, రవాణా మౌలిక సదుపాయాలు దేశం యొక్క పురోగతికి వేగం మరియు సామర్థ్యాన్ని పెంచుతుంది రవాణా రంగంలో పనిచేసే కార్మికుల పరిస్థితి మరింత జిగుప్సాకరంగా ఉంది. ప్రతి టోల్ గేట్లో రవాణా బండి వెళ్లాలంటే కనీసం మూడు వందల తక్కువ కాకుండా రుసుము ఉంటుంది. దేశంలో కోటి వాహనాలు వెళుతున్నాయి మరి ఎక్కడా డ్రైవర్ క్లినర్లకు దప్పిక అయితే కనీసం గుక్కెడు నీళ్లు ఇచ్చే టోల్ ప్లాజా లు లేవు. రవాణా రంగంలోని కార్మికుడు జీవితమంతా గుట్కా, ఖైనీ, పాన్ పరాగ్, బీడీ, సిగరెట్ తో పొగచూరి పోయింది. వీరు ప్రమాదాల బారిన పడి అంగవైకల్యం లేదా ప్రాణం పోతే ఇన్సూరెన్స్, కాంపెన్సేషన్ కోసం సంవత్సరాలు ఎదురు చూడాలి. చాలా మంది సంస్థలలో ఆధునిక లాభదాయకతను తీసుకురావడంలో లేబర్ కీలక పాత్ర పోషిస్తుంది. వర్క్ డ్రైవ్ సంతృప్తికరంగా అర్హత, సిద్ధం ప్రేరణ పొందని అవకాశం ఉన్నట్లయితే, యాంత్రిక లాభదాయకతను మెరుగుపరచడానికి స్వీకరించిన ప్రతి సాధనం ప్రయోజనం లేకుండా ఉంటుంది. ఆర్థిక స్థోమత పరిమితులకు లోబడి పనిచేసే హక్కు, విద్య నేర్చుకొనే హక్కు కల్పించాలి. నిరుద్యోగులకు, వృద్ధులకు, వికలాంగులకు, అణగారిన వర్గాలకు సహాయాన్ని అందించాలి. ప్రజలకు పనిచేసే, ప్రభుత్వ సహాయాన్ని పొందే హక్కు కల్పించడం. స్త్రీలకు ప్రసూతి సౌకర్యాలు అందించడం. కార్మికులకు పని చేసే ప్రదేశాల్లో, పనులను చేయించటంలో న్యాయ, ధర్మబద్ధమైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలి. కార్మికులకు కనీస జీవన వేతనం కార్మికుల జీవన ప్రమాణానికి సరిపోయే వేతనం అందేలా చర్యలు తీసుకోవాలి. కార్మికులకు యాజమాన్యంలో భాగస్వామ్యం కల్పించడం. సహకార సంఘాలను ప్రోత్సహించాలని ఆదేశిక సూత్రాన్ని 2011లో పొందుపర్చారు. సమాన పనికి సమాన వేతనం అనేది రాజ్యాంగ లక్ష్యం అని సుప్రీంకోర్టు పేర్కొంది. శాశ్వత ఉద్యోగులను తొలగించడానికి కారణాలను తెలుపకుండా మూడు నెలల ముందు నోటీసు ఇచ్చి లేదా బదులుగా నోటీసు కాలపరిధికి జీతం చెల్లించి తొలగించడాన్ని ప్రజా విధానానికి వ్యతిరేకంగా రైట్ టు హియర్ నిరాకరించిందని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది. రవాణా రంగ కార్మికులకు ప్రతి ఇరవై హేను కిలోమీటర్లకు జనతా క్యాంటిన్లో టీ, కాఫీ, మంచినీరు, మజ్జిగ, లస్సి, బిస్కెట్, బ్రెడ్ బేకరీ ఐటమ్స్ అందుబాటులో ఉండాలి. క్యాంటిన్లు సహకార సంస్థ ద్వారా లేదా నిరుద్యోగులకు ఉపాధి పెంచే విధంగా ఎవరు ముందుకు రాని పక్షంలో ధార్మిక స్వచ్ఛంధ సంస్థలకు ఇస్తే మంచిది. అలాగే టీ, కాపీ తినుబండారాలు ధరల పట్టిక లేకుండా అధిక రేట్లకు అమ్ముతున్నా పట్టించుకునే వారు లేరు. డ్రైవర్లకు మంచి ఆరోగ్య అలవాట్లు నేర్పితే మంచిది. డ్రైవర్ల యొక్క సంక్షేమం కొరకు నిధిని ఏర్పాటు చేయాలి. ప్రమాదవశాత్తు చనిపోయిన డ్రైవర్ మరియు క్లినర్ కుటుంబాలకు సత్వరమే పింఛను వచ్చేట్లు చట్టం తేవాలి. బస్తి మొహల్లా, గడప గడపకు డాక్టర్లను పంపుతున్న ప్రభుత్వాలు డ్రైవర్ క్లినర్ లకు ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి సుఖవ్యాధులు, చెడు అలవాట్లు, సంక్రమిత వ్యాధులు, అంటురోగాలపై అప్రమత్తత చేస్తే కొంతమేరకు వారికి జరిగే నష్టాన్ని నివారించవచ్చు.

**డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక.**

# నిన్న శత్రువు, నేడు ఆయుధం !

గత తొమ్మిది సంవత్సరాలలో సిబిఐ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు జరిపిన దాడులు, మోపిన కేసులు ప్రతిపక్షాలకు చెందిన వారి మీదనే. కేసులు మోపి కొంత మందిని లొంగదీసుకొని తమ పార్టీలో చేర్చుకోవటం, కొందరిని బెదిరించి పార్టీలోకి లాక్కోవటం వంటి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇతరుల మీద ఆరోపణలు చేసే ముందు తమ నిర్వాకాలను చూసుకోవాలి. తమ ప్రభుత్వ చర్యలను సమర్థించుకోవటం చూస్తుంటే గురివిందలు గుర్తుకు వస్తున్నాయి. 'యువత ముందు నిలుచొని చెబుతున్నాను. ఢిల్లీలోని ప్రభుత్వం సిబిఐని చూపించి మమ్మల్ని భయపెట్టలేదు", "సిబిఐ మీద దేశం విశ్వాసం కోల్పోయింది", "సిబిఐకి భయపడని వారిలో నేను ఒకడిని", "మీరు ఏమైనా చేసుకోండి, కానీ సిబిఐ భయంతో అభివృద్ధి బాటను వీడేది లేదు", "పరిణామాలు ఎలా మారతాయో నాకు తెలుసు. కానీ మేము సిద్ధపడి ఉన్నాం"...పాఠకులకు ఈ మాటలు ఎవరివో అర్థమయ్యే వుంటాయి. ఇంకెవరివి! మోడీ ఏలుబడిలో వేధింపులకు గురవుతున్న ప్రతిపక్ష నేతలు చేసిన ప్రకటనలు అనుకుంటే పొరపాటు. సాక్షాత్తూ మన గౌరవనీయ ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ సి.ఎం పదవిలో ఉన్నపుడు చేసిన ఆరోపణలు. సిబిఐ గురించి మోడీ చెప్పిన ఈ అంశాలు నరేంద్రమోడీ వెబ్‌సైట్‌లో ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. అంతే కాదు మోడీ చెప్పిన సుభాషితాలు ఇంకా ఇలా ఉన్నాయి. "సిబిఐ అంటే కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్", "గుజరాత్‌ను కించపరిచేందుకు అబద్ధాలు చెప్పవద్దు", "సిబిఐని రాజకీయమయం కావించేందుకు సమయం వెచ్చించే బదులు ఉత్తరాఖండ్‌లో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయ పడేందుకు వెచ్చించండి"... అని కూడా చెప్పారు. 2013 జూన్ 24న గాంధీనగర్‌లో స్వామి వివేకానంద ఉపాధి వారంలో భాగంగా జరిగిన సభలో నరేంద్ర మోడీ ప్రసంగించారు. పైన పేర్కొన్న ఆరోపణలన్నీ అక్కడ చేసినవే. ఇంతే కాదు.... నరేంద్ర మోడీ పదే పదే సిబిఐపై దాడి చేశారు. ఒక్క సిబిఐ మీదనే కాదు, చివరికి కోర్టులు, జడ్జీలను కూడా లాగారు. భావనగర్‌లో 2010 జులై 31న మాట్లాడుతూ "గుజరాత్ నుంచి కేసులను బదిలీ చేయాలని సిబిఐ చెబుతున్నది. ఇది గుజరాత్ లోని కోర్టులను, లాయర్లను అవమానించటమే, ఎంతకాలం దీన్ని సహించాలి? మన న్యాయ విశ్వవిద్యాలయాలను మూసుకోవాలా? లాయర్లు రోడ్డున పడాలా? తొలుత నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. తరువాత పోలీసులు, ఇప్పుడు కోర్టులు. నా రక్తం ఉడికిపోతోంది...నా సన్నిహితుడు అమిత్ షా మీద సిబిఐ కేసు నమోదు చేసింది. ఇది ప్రభుత్వాన్ని బలహీనపరిచే రాజకీయ ప్రయత్నమే. నరేంద్ర మోడీని భయపెట్టే ప్రయత్నాలు మానుకోండి. అతన్ని భయపెట్టలేరు...." అని చెప్పారు. ప్రస్తుతానికి వద్దాం...అవినీతిలో కూరుకుపోయిన వారందరూ ఒక దగ్గరకు చేరుతున్నారని ప్రధాని మోడీ ఇటీవల ఆరోపించారు. కాంగ్రెస్‌తో సహా 14 పార్టీలకు చెందిన వారు సిబిఐ, ఇ.డి లను తమ నేతల మీద ప్రయోగిస్తున్నారంటూ సుప్రీంకోర్టు తలుపు తట్టగా విచారణకు స్వీకరించింది. దీంతో మో-షా రంగం లోకి దిగారు. యుపిఏ 2004-14 పాలనా కాలంలో అక్రమాలకు పాల్పడిన వారి నుంచి కేవలం రూ.5 వేల కోట్ల విలువ గల ఆస్తులు మాత్రమే పిఎంఎల్ఏ కేసుల్లో స్వాధీనం చేసుకున్నట్లు...తాము తొమ్మిది సంవత్సరాల్లో రూ. లక్షా పది వేల కోట్ల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు ప్రధాని చెప్పారు. యుపిఏ పాలనా కాలంలో ఇ.డి 112 దాడులు చేసి రూ. 5,346 కోట్లు స్వాధీనం చేసుకోగా మోడీ అధికారానికి వచ్చాక ఎనిమిది సంవత్సరాల్లో 3010 దాడులు రూ. 99,356 కోట్ల ఆస్తి స్వాధీనం చేసుకున్నట్లుగా 2022 జులై 27న పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటించింది. దీని ప్రకారం కాంగ్రెస్ ఏలుబడిలో సగటున ఒక్కో కేసులో రూ. 47.7 కోట్ల వంతున స్వాధీనం చేసుకోగా మోడీ పాలనలో అది రూ. 33 కోట్లుగా ఉంది. విదేశీ మారకద్రవ్య అక్రమాల కేసులు ఇదే విధంగా 8,586 నుంచి 22,320కి పెరిగినట్లు ప్రభుత్వం చెప్పింది. దాడులు జరిపిన 3,010 కేసులలో చార్జిషీట్లు దాఖలు చేసింది 888 కేసుల్లో కాగా, శిక్షలు పడింది 23 కేసుల్లో. వాటిలో స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ రూ. 869 కోట్లని కూడా ప్రభుత్వం తెలిపింది. అందువలన దాడుల సంఖ్య పెరిగినా ఆస్తులను లక్ష కోట్ల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించినా తేలిన కేసులు, స్వాధీన మొత్తాలను చూస్తే అది నామమాత్రమే అన్నది స్పష్టం. మోడీ ఏలుబడిలో 2014 ఏప్రిల్ ఒకటి నుంచి 3,555 మనీలాండరింగ్ కేసులు నమోదు కాగా చార్జిషీట్లు దాఖలు చేసింది 2022 మార్చి వరకు 992 మాత్రమే. అవినీతి, అక్రమాల పట్ల తామెంత నిబద్ధతతో ఉన్నదీ తమ ఏలుబడిలో కేసుల సంఖ్య పెరగటాన్ని సూచిస్తున్నదని ప్రభుత్వం చెప్పుకుంది. వాటిలో ఎక్కువ భాగం బెదిరింపులు, కేసుల్లో ఇరికించేందుకు చేసిన దాడులే అన్నది విమర్శ. అదానీకి 2014లో ఉన్న ఎనిమిది బిలియన్ డాలర్ల సంపద 2022 నాటికి 137 బి.డాలర్లకు పెరిగిందంటే అది సక్రమంగా జరిగింది కాదన్నది జగమెరిగిందే. గత తొమ్మిది సంవత్సరాల్లో మీకది నాకిది అన్నట్లుగా పంచుకుంటున్న ఉదంతాలు పెరిగాయి. పెద్ద నోట్ల రద్దు, పారదర్శకతకు డిజిటల్ లావాదేవీలు, నల్లధనాన్ని అరికట్టినట్లు ఎన్నో కబుర్లు చెప్పారు.

# పాత్రికేయులకు అండ ఏపీడబ్ల్యూజేఎఫ్ జండా!

**మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక చేయూత**

**జర్నలిస్ట్ హక్కులకై అవిశ్రాంత పోరు**

**జర్నలిస్ట్ కష్టాలలో ఆపన్న హస్తం**

**ఏపీడబ్ల్యూజేఎఫ్ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి నీలావన వేంకటేశ్వర్లు(వెంకట్)**



నూజివీడు, ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి: జర్నలిస్టుల హక్కులకై పోరాడుతూ, కష్టాలలోని జర్నలిస్టులకు అన్నివేళలా అండగా ఉంటూ భరోసా కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) అన్ని వేళలా సిద్ధంగా ఉంటుందని ఫెడరేషన్ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి నీలావన వేంకటేశ్వర్లు (వెంకట్) అన్నారు. నూజివీడు మండలం యనమదల గ్రామానికి చెందిన పాత్రికేయుడు మాపర్తి సత్యనారాయణ(సత్యం) ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆదివారం ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులు, ప్రభుత్వాలు కల్పించిన జర్నలిస్ట్ హక్కులను పొందేందుకు అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఆపదలోని జర్నలిస్టులకు అన్నివేళలా ఏపీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉ ంటుందని అన్నారు సమాజంలోని అనేక సమస్యలు, రుగ్మతులను ఎత్తిచూపుతూ వాటి పరిష్కారం కోసం నిస్వార్ధంగా అలుపెరుగని పోరాటం చేసే ఒకే ఒక్క వర్గంగా జర్నలిస్ట్ లు అని అన్నారు. ఏ విధమైన లాభాపేక్ష, జీతభత్యాలు లేని జర్నలిస్టులను కాపాడుకోవడం అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులను ప్రత్యేకంగా గుర్తించి జర్నలిస్ట్, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ స్థాయి పూర్తి ఉచిత వైద్యం, ఉచిత విద్య అందించడంతోపాటు నివేశన స్థలాలు మంజూరు చేసి ప్రభుత్వమే గృహాలను నిర్మించి అందించాలన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులకు నేటి సమాజంలో ఏ విధమైన భరోసా, భద్రత లేకపోవడం విచారకరమన్నారు. ఆపదలోని జర్నలిస్టులను తోటి జర్నలిస్టులు ఆదుకోవడం బాధ్యతగా గుర్తించి ఐకమత్యంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ అధ్యక్షులు అలీ అబ్బాస్ మాట్లాడుతూ జర్నలిస్టులు అన్నదమ్ముల వలె కలిసిమెలసి ముందడుగు వేసి సమస్యల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఫెడరేషన్ కోశాధికారి అబ్బదాసరి వసంతరావు మాట్లాడుతూ ఒకరికి ఒకరుగా చేయి చేయి కలిపి జర్నలిస్టులు సమైక్యంగా సాగితే అన్నింటా విజయం సాధించడం సులువేనని సోదాహరణంగా వివరించారు. ప్రముఖ సామాజికవేత్త పోలుకొండ పురుషోత్తమ దేవ్ మాట్లాడుతూ నేటి స్వార్థపూరిత కలుషితమైన సమాజాన్ని సరైన మార్గంలో వేలు పట్టి నడిపించగలిగే శక్తి జర్నలిస్టులకు మాత్రమే ఉందని అన్నారు. అలాంటి జర్నలిస్టులను అన్ని వర్గాల ప్రజలు రక్షణ కవచంలా ఏర్పడి సంరక్షించుకోవలసిన బాధ్యత ఉందన్నారు. జర్నలిస్టులు లేకుంటే సమాజం పూర్తిగా పెడదారిన పయనిస్తుందని తెలిపారు. ఫోర్త్ ఎస్టేటుగా పిలుస్తున్న జర్నలిస్టులు సమాజ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించే మూల స్తంభం అని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నూజివీడు మండలం యనమదల గ్రామంలో ఇటీవల మృతి చెందిన పాత్రికేయుడు మాపర్తి సత్యం కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆదివారం ఆర్థిక చేయూత అందించింది.

# గార్లశ్రీనివాస రావు ఆధ్వర్యంలో శ్రీనివాసరావుకు సన్మానం



బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: బాపట్ల రైల్వే స్టేషన్ ఎదురు గా ఉన్న రైస్ మిల్లర్స్ అసోషియేషన్ హాల్ లో గొర్లశ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో,బాపట్ల D.S.P A. శ్రీనివాసరావు కు బాపట్ల స్నేహ క్లబ్ ,మాస్టర్ కీ టివి తరుపున శాలువా, పూలదండలతో ఘనంగా స న్మనం చేయుట, మాట్లాడిన వారిలో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ,సన్మాన గ్రహీత బాపట్ల డీఎస్పీ శ్రీనివాసరావు. పై కార్యక్రమం లో స్నేహా క్లబ్ ప్రెసిడెంట్ కాగిత.సుందర్దాసు,Dpt గవర్నర్ Dr. కాగిత.వరప్రసాద్,బాపట్ల అంబేడ్కర్ టివి కంటెంట్ ఓనర్ గురజాల.శ్రీనివాసరావు,Willam Booth College Correspondence & Secretary మేజర్ కె.డేవిడ్ పాల్, ఎక్స్ బి ప్రిన్సిపాల్ డి.శ్యామ్ లీవింగ్ స్టన్ పాలుగున్నారు.

# జగన్ రెడ్డి పాలనలో వ్యవస్థలు,అన్ని వర్గాల ప్రజలు అవస్థలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి.): జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి, అక్రమాలు, దుర్మార్గాలు,దౌర్జన్య కాండతో దోచుకొని దాచుకోవడంలో వైసీపీ నేతలు మునిగి తేలుతున్నారు.పల్నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ డా.చదలవాడ అరవింద బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ..... 2019 ఎన్నికల్లో సింపతితో గెలవడం కోసం జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయిని అత్యంత కిరాతకంగా హత్య చేయించారని వివేకానంద రెడ్డి హత్యలో సొంత కుటుంబ సభ్యులు అవినాష్ రెడ్డి,భాస్కర్ రెడ్డి ముద్దాయిలుగా ఉ న్నారని ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి హత్య జరిగి ఉ ండదన్నారు.జగన్ రెడ్డికి పరిపాలన చేత కాదని అన్న క్యాంటీన్లు,ప్రజా వేదికను కూల్చివేశారన్నారు.ప్రజా వేదికను కూల్చి వేసి 9 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఒక ఆర్థిక నేరగాడు ముఖ్యమంత్రి అయితే ప్రజాధనం ఇలానే దుర్వినియోగం అవుతుందని మండిపడ్డారు.ప్రతి వ్యవస్థ జగన్ రెడ్డి పాలనలో అవస్థ పడుతుందని,ప్రభుత్వ స్కూళ్లు మూసివేశారని,అమ్మ ఒడి ఇంట్లో ఒక్క పిల్లవానికి పరిమితం చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని,జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల పాలిట శకుని మామలగా తయారయ్యారని దుయ్యబట్టారు. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగం నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులుగా మార్చేశారని ఆరు లక్షల మంది సాఫ్ట్వేర్ ఉద్యోగులు జగన్ రెడ్డి చేతగాని పాలన వల్ల నిరుద్యోగులు మారారని డా.చదలవాడ మండిపడ్డారు. వసతి దీవెన సంవత్సరానికి నాలుగు సార్లు వేయాల్సి ఉండగా మూడుసార్లు వేసి ఇంజనీరింగ్ అయిపోయిన పేద విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోకుండా కాలేజీ యాజమాన్యానికి, విద్యార్థులకు కుమ్ములాట సృష్టించారన్నారు. అంబేద్కర్ విదేశీ ఓవర్సీస్ విద్యానిది అంబెడ్కర్ పేరును తీసివేసి జగనన్న విదేశీ విద్యా కానుకగా పేరు మార్చడం అంబేద్కర్ ను అవమానించడమేనన్నారు.అంబేద్కర్ కు జగన్ రెడ్డికి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉ ందని దేశానికేతలామానికమైన భారత రాజ్యాంగాన్ని నిర్మించిన వ్యక్తి అంబేద్కరని ప్రజా ధనాన్ని దోచుకొని 16 నెలలు జైల్లో ఉన్న ఆర్థిక నేరగాడు జగన్ పేరు పెట్టడం ఏంటని డా??చదలవాడ అరవింద బాబు ప్రశ్నించారు.జగన్ రెడ్డి పాలనలో రైతులకు సబ్సిడీ విత్తనాలు,సబ్సిడి ఎరువులు, పంటలకు గిట్టుబాటు ధరలు,పంట నష్టం భీమా అందించకుండా రైతాంగాన్ని పూర్తిగా మోసం చేశారన్నారు.రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం నియంత్రణ పర్యవేక్షణ మాత్రమే చేసిందని రైతు భరోసా కేంద్రాల నిర్మించామని వైసీపీ నేతలు గొప్పలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు.జగన్ రెడ్డి నిర్ణయాలతో వైసీపీ నేతల ఆస్తులు పెరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ ఖజానా మాత్రం దివాలా తీస్తుందని దుయ్యబట్టారు.రాష్ట్రంలో 56 లక్షల వృద్ధాప్య,వికలాంగుల,వితంతు పెన్షన్లు ఉండగా జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 40 లక్షలకు కుదించి,అధికారంలోకి రాగానే పెన్షన్ 3000 ఇస్తామని చెప్పి ఇవ్వకుండా వృద్ధులను మోసం చేశారన్నారు.జగన్ రెడ్డి పాలనలో ల్యాండ్,శాండ్,మైన్స్,వైన్స్,గుట్కా,గంజాయి,డ్రగ్ మాఫియా చలరేగిపోతుందని మాఫియా కింగులుగా వైసిపి నేతలు తయారయ్యారని ఎద్దేవా చేశారు.తల్లికి అన్నం పెట్టలేని వాడు పిన్నమ్మకు బంగారు గొలుసు చేస్తానన్నట్టు ఒక రాజధాని కట్టడానికి చేతకాని దద్దమ్మ మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడుతున్నారని నిప్పులు చెరిగారు.ఒక ఆర్థిక నేరగాడి పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజల మగ్గిపోతున్నారని “ఇదేం ఖర్మ ఆంధ్ర రాష్ట్రానికి” అని ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్లంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.జగన్ రెడ్డి పాలనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,దళితుల పైన దాడులు పెరిగిపోయాయని అన్ని వర్గాల ప్రజలు వైసీపీ వైరస్ ను చూసి భయపడుతున్నారని డా??చదలవాడ అన్నారు.జగన్ రెడ్డి అసమర్థ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసుకు చెందారని వైసీపీకి పాలించే హక్కు లేదని వైసీపీ ఎమ్మెల్యేలు,మంత్రులు దద్దమ్మలుగా మారారని తెలిపారు.ఈ సమావేశం లో టీడీపీ నాయకులు గొట్టిపాటి జనార్దన్ బాబు,కొట్టా కిరణ్,మన్నన్ షరీఫ్,మీరవాలి,అత్తులూరి సుబ్బారావు,చల్ల సుబ్బారావు, హనుమ ప్రసాద్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని వాడుకుని వదిలేసిన జగన్



భీమవరం ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. జగనాసుర రక్తచరిత్ర జగన్ చిత్రపటాన్ని చించివేశారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ క్రిమినల్ స్వభావం కలిగిన జగన్ తనతో ఉన్న వారిని ప్రలోభపెట్టి వారిచేత నేరాలు చేయించి తన చేతులు దులుపుకుంటాడని అధికారం కోసం తన కుటుంబాన్ని వాడుకుని వదిలేశారని విమర్శించారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ జగన్ తన తండ్రి మరణాన్ని వాడుకుని ఓదార్పు యాత్రలు చేసినా అధికారం రానందున అధికారం కోసం తన సొంత బాబాయిని హత్య చేయించారని ఆరోపించారు. తణుకు మాజీ ఎమ్మెల్యే అరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ వైయస్ వివేకా హత్య చేయబడితే జగన్ తన సొంత పేపరు, చానల్ ద్వారా ముందు గుండెపోటుగా చిత్రీకరించి తరువాత నారాసుర రక్తచరిత్రగా వర్ణించి టిడిపిపై బురద చల్లారని విమర్శించారు. తాడేపల్లిగూడెం ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ జగన్ బాబాయ్ హత్యానంతరం అధికారంలోకి వచ్చాక సిబిఐ విచారణ అవసరం లేదని కేసును తప్పుదోవ పట్టించారని విమర్శించారు. నరసాపురం ఇంచార్జ్ పొత్తూరి రామాంజనేయరాజు మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలపై సుమారు 408 క్రిమినల్ కేసులో నమోదయి ఉండడం రాష్ట్రంలో అరాచక, రాక్షసపాలన కొనసాగుతున్నడానికి నిదర్శనమని అన్నారు. నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి వేటుకూరి శివరామరాజు మాట్లాడుతూ జగన్ కు అధికారులకు చిక్కకుండా అవినీతి అక్రమ సంపాదన ఎలా సంపాదించాలో తెలుసునని దేశంలోనే సంపన్న ముఖ్యమంత్రిగా అక్రమ సంపాదనతో ముందున్నారని తెలిపారు. ఈసమావేశంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, టీడిపి పట్టణ, మండల అధ్యక్షులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, రేవు వెంకన్న, కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, కౌరు పృధ్వి శంకర్, కడలి వాసు, కొండవీటి శ్రీనివాస్, తోట ఫణి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాలుగా అవోపా సేవలు ప్రశంసనీయం



చీరాల, ఏప్రియల్ 30, ప్రజా పాలన : అలుపెరుగకుండా, నాలుగు దశాబ్దాలుగా, నిరంతరం అవోపా చేస్తున్న, సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని, ట్రాన్స్ కో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ గాదంశెట్టి సుబ్రహ్మణ్యం, చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి శీరాం ఇంద్ర నీల్ లు అంటూ, అవోపా అధ్య క్షులు వలివేటి మురళీకృష్ణ, అవోపా కార్యవర్గ సభ్యులను అభినందించారు. అవోపా -చీరాల అధ్యక్షులు వలివేటి మురళీ కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా ట్రాన్స్ కో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ గాదంశెట్టి సుబ్రహ్మ ణ్యం, ఆత్మీయ అతిథిగా చీరాల సెయింట్ ఆన్స్ ఇంజ నీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి శీరాం ఇంద్రనీల్ లు హాజరై, అవోపా సేవలను అభినందిస్తూ, కంప్యూటర్ కోర్సు ఉపయోగాలను వివరించారు. అవోపా -చీరాల అధ్యక్షులు వలివేటి మురళీ కృష్ణ మాట్లాడుతూ, నేటి సమాజానికి కంప్యూటర్ ఆవశ్యకతను వివరిస్తూ, “అవోపా “ చీరాలలో గత 40 సంవత్సరాలుగా విద్యా, వైద్యం, ఉపాధి రంగాలలో సమాజానికి అందజేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, “వలివేటి మహాత్మాగాంధీ, లీలావతి అవోపా కంప్యూటర్ శిక్షణాకేంద్రం “ద్వారా, 2005 నుండి, కొన్ని వేలమంది పెద్దలకు, విద్యార్థులకు, మహిళలకు, కంప్యూటర్ కోర్స్ లో ఇప్పటికి 147 బ్యాచ్ ల ద్వారా శిక్షణ ఇప్పించామన్నారు. కేవలం విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని, 6 నుండి 12 వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు, ప్రతి ఏటా వేసవి సెలవులలో ఇస్తున్న కంప్యూటర్ కోర్సు శిక్షణ లో భాగంగా, ఈ ఏడాది 145 మంది విద్యార్థులు 7 బ్యాచ్ లు గా ఎం ఎస్ ఆఫీస్, డీటీపీ లలో శిక్షణ ఇవ్వబోతున్నామని వెల్లడించారు.కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ఎంతోమంది సహృదయులైన దాతల సహకారంతో, సేవా కార్యక్రమాలను చేయగలుగు తున్నామని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శి కోడూరి ఏకాంబరేశ్వర బాబు, చీరాల అవోపా చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ను వివరించగా, కోశాధికారి పేర్ల వెంకటరామయ్య మాట్లాడు తూ, సభ్యుల సమిష్టి సహకారం స్ఫూర్తి దాయకమన్నారు.కార్యక్రమంలో సభ్యులు కోట రమేష్, చారుగుళ్ల గురుప్రసాద్, మువ్వల వెంకట రమణారావు, కందుకూరి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా, ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి)పల్నాడు జిల్లా, ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికఆదివారం ఏపీ పీటీడీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జి గోవిందు అధ్యక్షుడు గా వ్యవహరించారు. ముఖ్య అతిథి గా రాష్ట్ర ఉ పాధ్యక్షులు గుండాల రవికుమార్ హాజరైనారు. రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల లు ఐక్యంగా ఉండి హక్కు వికాసం పోరాడితే సాధించలేని వి ఏమీ లేదన్నారు. జిల్లా కమిటీ నూతన కమిటీని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పల్నాడు జిల్లా ఏపీ పీటీడీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జి.గోవిందు కార్యదర్శి గా చిలకా చంద్రశేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి.వరప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్ గా ఎన్.సాంబశివరావు, జాయింట్ సెక్రటరీ గా ఏ.చిన్న , కోశాధికారి గా కె.పి.బాబు,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఉయ్యాల శ్రీనివాసరావు, వినుకొండ,మాచర్ల,పిడుగు రాళ్ళ , చిలకలూరిపేట లోనుండి ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది.

# కోర్టు కేసుల్లో ఉన్న భూ వివాదాలలో పోలీసుల జోక్యంను ప్రశ్నిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బసవా రేవతి



నూజివీడు, ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని గురుదత్త ఆశ్రమం సమీపంలో ఉన్న 2 ఎకరాల 79 సెంట్లు భూ వివాదంలో పోలీసులు జోక్యం పలు అనుమానాలకు తావిస్తోందని బసవా కుటుంబ సభ్యులు ఆరోపించారు. సివిల్ మేటర్ లో పోలీసులు జోక్యం ఏమిటని బసవ కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. తమకు కోర్టు నుండి ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ పోలీసులు డాక్టర్ శేషగిరిరావుకి కొమ్ము కాస్తున్నారని బసవా కుటుంబ సభ్యులు బసవ వినయ్, బసవ రామకృష్ణ, బసవ రేవతి లు ఆరోపించారు. డాక్టర్ శేషగిరిరావు, నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ తో మాకు ప్రాణహానీ ఉందని, మాకు ప్రాణ రక్షణ ఎవరు కల్పిస్తారని మాజీ మున్సిపల్ చైర్మన్ బసవా రేవతి, కుటుంబ సభ్యులు ప్రశ్నించారు. మేము ఉదయం పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికి మా ఫిర్యాదును పట్టించుకోకుండా పోలీసులు కావాలని మాకు అన్యాయం చేశారన్నారు. ఒక డిఎస్పి స్థాయి అధికారి భారీగా పోలీస్ పహారా పెట్టి దగ్గరుండి సివిల్ మేటర్లో ఇన్వాల్వ్ అయ్యి పనిచేయటం నూజివీడు చరిత్రలో లేదని బసవా కుటుంబం సభ్యులు తెలిపారు. డిఎస్పి వారికి కొమ్ము కాయటం పట్ల పలు అనుమానాలను బసవ కుటుంబ సభ్యులు వ్యక్తం చేశారు.

# జగనన్నే మా భవిష్యత్తు గ్రాండ్ సక్సెస్

## నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి.)జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందనతో గ్రాండ్ సక్సెస్ చేశామని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మన నరసరావుపేట నియోజకవర్గానికి విషయానికి వస్తే 87,546 కుటుంబాలు ఉంటే వాటిలో నేటికి 80,017 కుటుంబాలను కలవటం జరిగింది, అంటే 91.40% ఈ సర్వేలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . క్లస్టర్ ఇంచార్జీ లు, వాలంటరీలు, పార్టీ శ్రేణులతో కలిసి నరసరావుపేట నియోజకవర్గంలో ప్రతీ ఇంటికి వెళ్ళటం జరిగిందని అన్నారు. ఏప్రిల్ 7వ నుంచి 29వ తేదీ వరకు 15వేల సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్ సర్వే ఈ రోజుతో ముగుస్తుంది, 7లక్షల మంది పార్టీ సైనికులు మెగా పీపుల్ సర్వేలో ప్రతి ఇంటిని పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి 45 లక్షల ఇల్లును సందర్శించి అందులో కోటి పది లక్షల ఇల్లును జగనన్నకు మిస్డ్ కాల్ రూపంలో మద్దతు తెలిపారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు జరిగిన మంచిని వివరించాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్సిపి ముందుకు వెళుతుంది.గతంలో జన్మభూమి కమిటీల పేరుతో చంద్రబాబు ప్రజలను మోసం చేశారు. గ్రామ వాలంటీర్ వ్యవస్థ ద్వారా జగన్మోహన్ రెడ్డి మధ్యవర్తులు, దళారులు లేకుండా లబ్ధిదారులకు నేరుగా వారి అకౌంట్లో జమ చేసి లబ్ధి చేకూర్చారని అన్నారు.కుల మతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, అవినీతి రహితంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగుతోంది.భారత దేశంలోనే ఎక్కడా కూడా ఆంధ్రాలో ఉన్న సిస్టం లేదు. ప్రతి చోటా 30%, 40% మాత్రమే లబ్ధి చేకూరితోంది. ఆంధ్రాలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో 100% లబ్ధి చేకూరితోందని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రజలు ఎవరూ ఇబ్బందులకు లోని కాకూడదన్న ఉద్దేశంతో పథకాలన్నీ అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి .పరిపాలనలో ఎటువంటి అనుభవం లేకపోయినా ప్రజా మద్దతుతో మంచి పరిపాలన అందిస్తున్న జగన్ మోహన్ రెడ్డి అని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, వార్డు ఇంచార్జీ లు తదితరులు పాల్గొన్నారు.

## మే 2వ తేదీన శ్రీ హరిణి ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ డిగ్రీతో ప్రభుత్వ ఉద్యోగ ఉచిత అవగాహన సదస్సు




పల్నాడు జిల్లా. నరసరావుపేట : ఏప్రిల్ 30. (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్ లో గల శ్రీ హరిణి ఐఏఎస్ అకాడమీ నందు అకాడమీ డైరెక్టర్ కంచర్ల నరేంద్ర మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మే రెండో తేదీన శ్రీ హరిణి ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థి విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సివిల్ సర్వీస్ డిగ్రీ అర్హతతో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఎలా అని ఉచిత అవగాహన సదస్సు మే 2వ తేదీన నరసరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కాలేజీలో సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మరియు ఢిల్లీ నుంచి ఇండియన్ ఎకానమీ ఫ్యాకల్టీ యోగేంద్ర కుమార్ శర్మ రానున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా ఈ యొక్క అవగాహన సదస్సు పల్నాడు జిల్లాలోని విద్యార్థి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరిణి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ కంచర్ల నరేంద్ర మరియు యోగేంద్ర శర్మ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వైసిపి ఇంచార్జి



చీరాల, ఏప్రియల్ 30, ప్రజా పాలన : చీరాల నియోజకవర్గ పరిధి లోని, వేటపాలెం మండలం, కొత్త పేట పంచాయితీ పరిధి గోపాల్ నగర్ లో, మున్సి పల్ ఆఫీస్ లో అటెండర్ గా పనిచేస్తున్న, చింతలపూడి శ్రీనివాసరావు కుమారుడు కిరణ్ కుమార్– కావ్య ల వివాహ మహోత్సవ వేడుకలకి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ హాజరై, వధూ వరుల ను ఆశీర్వదించి, వారికి శుభా కాంక్షలు తెలిపారు.వైసిపి ఇంచార్జి వెంకటేష్ వెంట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, తులసి, కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, తదితర నాయకులు ఉన్నారు.

## రానున్న పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ చట్టబద్ధత కల్పించకపోతే బిజెపి సభలను అడ్డుకుంటాం: మీరయ్య మాదిగ



పల్నాడు జిల్లా .నరసరావుపేట . ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా కార్యాలయం లో ఎస్సీ వర్గీకరణ కోరుతూ రాష్ట్రస్థాయి సమావేశ ఆహ్వానం నిమిత్తం తొలిసారిగా పల్నాడు జిల్లా నరసరావుపేటకు విచ్చేయుచున్న నాయకులు గౌరవనీయులైన ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు టి. ఎం. రమేష్ మాదిగ 20-5-2023 మధ్యాహ్నం 12 గంటలకు ఎస్సీ వర్గీకరణ కోసం బిజెపి పార్టీతో తాడోపేడో తేల్చుకునేందుకు వచ్చేయుచున్న టీ ఎం రమేష్ మాదిగ ని పల్నాడు జిల్లా సభను విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతరాల మీరయ్య మాదిగ పల్నాడు జిల్లాలో మాదిగలు మాదిగ ఉపకులాలు వర్గీకరణ సాధించుకునే దశలో పిలుపునిచ్చారు. మీరయ్య మాదిగ మాట్లాడుతూ మాదిగలు గత28 నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం న్యాయమైన పోరాటం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించుకునే నాధులు లేర ని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని 8 సంవత్సరాలు అయినా కానీ ఎస్సీ వర్గీకరణ ఊసు ఎత్తట్లేదు అని అన్నారు. జరగబోయే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగలు మాదిగల ఉపకులాలకు న్యాయం చేయాలని బిజెపి పార్టీని ఎం ఆర్ పి ఎస్ ఎస్ పల్నాడు జిల్లా తరపున డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ఎస్ గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి లెవెల్ లో బిజెపి పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తామని, బిజెపి పార్టీ జిల్లాలో ఎక్కడ సభ పెట్టిన ఎమ్మార్పీఎస్ఎస్ మాదిగలు, మాదిగ ల ఉప కులాలు బిజెపి పార్టీని అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం మే ఐదో తారీకు జరిగే సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ ఎస్ పల్నాడు జిల్లా నాయకులు కూచిపూడి రమేష్ మాదిగ , నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు మోదుగుల ప్రేమ్ కుమార్ మాదిగ, గొల్లపల్లి సామేలు, మల్లెల మధు, పవన్ కుమార్, మహిళా నాయకురాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమ్మ వారి గుడిని సందర్శించి ప్రత్యేక పూజలో బొర్రా వెంకటఅప్పారావు



సత్తెనపల్లి రూరల్ ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి రూరల్ మండలంలో నీ ఎన్నాదేవి గ్రామంలో వావిలాల్ నగర్ తమిళ్ కాలనీ లోని శ్రీ మత్తు మూర్తి యమ్మన్ దేవస్థానం 37వ తిరుమల మహోత్సవం సందర్భంగా సుబ్రహ్మణ్యం సెల్వకుమార్ కార్ సోమశేఖర్ ఆహ్వానం మేరకు సత్తెనపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు ఆహ్వానించడం జరిగింది ఈ ఆహ్వానం మేరకు బొర్రా వెంకట అప్పారావు గారు అమ్మవారి గుడిని సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగినది. కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల అధ్యక్షుడు సిరిగిరి పవన్ కుమార్, రాజుపాలెం మండల అధ్యక్షుడు తోట నరసయ్య, సత్తెనపల్లి రూరల్ అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, చిలకా సత్యం, రాయుడు బాలకృష్ణ, జాన్ పీరా, నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ రఫీ, తమిళ్ కాలనీ వాసులు, ఆలయ కమిటీ మెంబర్స్, జన సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత న్యాయవాదులదే: రిటైర్డ్ జిల్లా జడ్జి ఇస్మాయిల్



కడప, ప్రజా పాలన ప్రతినిధి 30 ఏప్రిల్: భారతదేశంలోని సర్వజనుల హక్కులను కాపాడుతున్న భారత రాజ్యాంగం ప్రమాద పంచుల్లో ఉందని దీనిని రక్షించుకోవాల్సిన బాధ్యత దేశంలోని న్యాయవాదులపై ఉందని రిటైర్డ్ జిల్లా జడ్జి ఇస్మాయిల్ అన్నారు.అఖిలభారత న్యాయ వాదుల సమాఖ్య ( ఐ ఏ ఎల్)( ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ) ఉమ్మడి కడప అన్నమయ్య జిల్లాల ఆరవ జిల్లా మహాసభ ఆదివారం కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగింది.లిఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లిరిటైర్డ్ జిల్లా జడ్జి ఇస్మాయిల్ మాట్లాడుతూలి భారతదేశంలో 6743 కులాలు పదుల సంఖ్యలో మతాలు ఉన్నాయని అదేవిధంగా దేశంలో హక్కులు కాల రాయబడుతున్న సర్వజనులు ఉన్నారని వీరందరి హక్కులను రక్షించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక ఉన్నతమైన రాజ్యాంగాన్ని రచించి అందరి హక్కులకు భంగం కలగకుండా చేశారని అయితే ప్రస్తుత పాలకులు ఒకే మత రాజ్యాంగాన్ని రచించాలని చూస్తున్నారని దీనిని ఎదుర్కొని రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత దేశంలో న్యాయవాదులు అందరిపై ఉందని ఆయన అన్నారు. కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ఐఏఎల్ నాయకులు నాగ సుబ్బారెడ్డి ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంగా భారతదేశ కొనసాగాలంటే న్యాయవ్యవస్థ పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా న్యాయవాదులు న్యాయ వ్యవస్థ పటిష్టతకు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జూనియర్ న్యాయవాదులు న్యాయవ్యవస్థలోనికి వస్తున్నారని వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఇందులో ఐఏఎల్ చురుకైన పాత్ర వహించాలని వారు అన్నారు.ఏడు సంవత్సరాల లోపల శిక్షలు ఉన్న నేరాలలో పోలీసులే బెయిల్ ఇచ్చే పద్ధతి సరే అది కాదని ఈ పద్ధతిలో మార్పు రావడానికి భారత న్యాయవాదుల సమైక్య తీవ్రంగా కృషి చేస్తుందని వారు అన్నారు న్యాయవాదులు అంటే కనీస గౌరవం లేకుండా పోలీసు లు ప్రవర్తిస్తున్నారని విపరీతంగా దాడులు చేస్తున్నారని న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి దేశవ్యాప్తంగా కూడా ఐఏఎల్ తీవ్రంగా కృషి చేస్తున్నదని వారు తెలియజేశారు. లిఐఏఎల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పై కడప తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామకృష్ణ ,తాహిర్ నిన్నటి దినం ఐటిఐ వద్ద దురుసుగా ప్రవర్తించి న్యాయవాదిని అని చెబుతున్నప్పటికీ పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి అసభ్యంగా మాట్లాడి భౌతిక దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు దానికి పాల్పడిన వారందరినీ తక్షణం సస్పెండ్ చేయాలని వాళ్ళు డిమాండ్ చేశారు.లి ఈ కార్యక్రమంలో ఐఏఎల్ నాయకులు మారుతి రెడ్డి, రామ కొండయ్య, అనిత, ఏవి.శివరాం, ముజఫర్ అహ్మద్, జీవి రత్నం, ఉమాదేవి, శశికళ, సూర్యనారాయణ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, మిఠాయిగిరి ఖాదర్ బాషా, అమీన్ పేరా, ఎన్ వెంకట శివ, చిన్నయ్య, టీవీ రమణ, నిరంజన్, పులికుంట ప్రమోద్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వేడి తెదేపాలోకి చేరికలు



జగ్గయ్యపేట ఏప్రిల్ 30 ప్రజాపాలన పట్టణంలోని ఒకటో వార్డు కాకాని నగర్ కు చెందిన గూటి శ్రీనివా సరావు అధికార వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగు దే శం పార్టీలో చేరారు. వీరికి శ్రీరా%శీ% సోదరులు తెలుగుదే శం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంలో శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్సార్ సిపి పార్టీ సోషల్ మీడియాలో బాగా యాక్టివ్ గా ఉంటూ అందరికీ తనదైన శైలిలో జవాబులు ఇస్తూ పార్టీ గెలు పుకు కృషిచేసిన నన్ను అధికారంలోకి వచ్చిన తర్వా త విస్మరించడంతో ఒకటో వార్డు కౌన్సిలర్ సామినేని మనోహర్ ఆధ్వర్యంలో శ్రీరామ్ సోదరుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబాల ఫణి, సైదా, జా నకిరామ్, యర్రబర్ల విజయ్, చిలుకూరి కార్తీక్, నున్న సాయి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు మంగళగిరి కోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి, ప్రజా పాలన ప్రతినిధి: ఈ రోజు మధ్యాహ్నం కార్పొరేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే మంగళగిరి కోర్టులో సుమారు 30 లక్షల రూపాయల నిధులతో అదనపు జిల్లా కోర్ట్ ఏర్పాటు చేయడానికి చేస్తున్న నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది.అలాగే కోర్టు భవనంలో పలు మరమ్మతులను కూడా ఎమ్మెల్యే ఆర్కే సూచనల మేరకు కార్పొరేషన్ అధికారులు చేస్తున్నారు, ఈ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆర్కే కార్పొరేషన్ అధికారులకు సూచనలు చేశారు.

## రాష్ట్ర భవిష్యత్తు జగన్ తోనే.. చీరాల కు ఉజ్వల భవిష్యత్తు కరణం వెంకటేష్ తోనే..



చీరాల, ఏప్రియల్ 30, ప్రజా పాలన : రాష్ట్ర భవిష్యత్తు జగన్ తోనే.., చీరాల కు ఉజ్వల భవిష్యత్తు కరణం వెంకటేష్ తోనే అని, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో గడపగడపకు వెళితే ప్రజాస్పందనను బట్టి స్పష్టమైందని, మాజీ జెడ్పిటిసి సభ్యులు బిట్రా శ్రీనివాసరావు అన్నారు. చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ఆదేశానుసారం, చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి పార్టీ ఇంఛార్జి కరణం వెంక టేష్ బాబు సూచనలనను సరించి, చీరాల మండలం ఈపూరు పాలెంలో 3వ సచివాలయం పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సభ్యులు బిట్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ, సొసైటీ భవనం ప్రాంతం, గాంధీ పార్క్ ప్రాంతం,40ఇళు,, బాయ్స్ హైస్కూల్, పద్మ నాభుని పేట తదితర అన్ని ప్రాంతాల్లో, జగన్ అన్న మా భవిష్యత్ కార్యక్రమం దిగ్విజయంగా ముగియడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జగన్ ను ప్రజలు ఏ విధంగా ఆదరిస్తున్నారో, చీరాల నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ రావాలని, వెంకటేష్ తోనే చీరాల అభివృద్ధి సాధ్యపడుతుందని, ప్రజలు స్వయంగా ఆనందంగా చెప్తుండటం, తమకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ కార్యక్రమాలు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని, స్టిక్కర్స్, ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలు తదితర వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 3వ సచివాలయ కన్వీనర్ షేక్ నూర్ మహమ్మద్/ బాబు, దేవరకొండ విజయ లక్ష్మి మండల మాజి కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్,నాయ కులు ముట్టె శేషులు, ఉడత లోకేశ్వరావు, షేక్ సుభానీ గృహ సారధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్గో బస్సుల ద్వారా పాఠ్యపుస్తకాల పంపిణీ



గుంటూరు : స్థానిక అమరావతి రోడ్డులోని ప్రభుత్వ పాఠ్యపుస్తక గోడౌన్ నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మండలాలకు ఆర్టీసి కార్గో బస్సుల ద్వారా పాఠ్యపుస్తకాల పంపిణీని ఆర్జెడి వి.ఎస్.సుబ్బారావు, డిఇఒ పి.శైలజ శనివారం ప్రారంభించారు. ఆర్జెడి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠశాలలు తెరవక ముందే మండల స్టాక్ పాయింట్లకు పుస్తకాలు చేరవేస్తున్నట్లు చెప్పారు. డిఇఒ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలతోపాటు, వర్క్‌బుక్స్, సెమిస్టర్ పుస్తకాలను పూర్తి స్థాయిలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యాసంవత్సరం ముగిసే నాటికే మరుసటి విద్యా సంవత్సరానికి అవసరమైన పుస్తకాలను ముద్రించి, జిల్లాకు పంపినట్లు చెప్పారు. జిల్లా పాఠ్యపుస్తక మేనేజర్ వి.వజ్రబాబు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పాఠశాలలకు 39 లక్షల పుస్తకాలు అవసరమని ప్రభుత్వానికి ఇండెంట్ పెట్టినట్లు చెప్పారు. ఇందులో మొదటి విడతగా 11.52 లక్షల పుస్తకాలకుగాను 10.14 లక్షల పుస్తకాలు వచ్చాయన్నారు. వాటిని ప్రతిరోజూ ఆర్టీసి కార్గో ద్వారా మండలాలకు పంపిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఏటిఎం సురేష్‌బాబు,

## రాఘవ లారెన్స్ నుంచి వారికి విన్నపం.!



సౌత్ ఇండియా సినిమా దగ్గర మల్టీ టాలెంటెడ్ నటుడు రాఘవ లారెన్స్ కోసం అందరికీ తెలిసిందే. చాలా కాలం గ్యాప్ తర్వాత తాను చేసిన చిత్రం "రుద్రుడు" తో మంచి హిట్ ని అయితే తనకు తెలుగు సహా తమిళ్ లో అందుకున్నాడు. అయితే తమిళ్ లో జరిపిన ఓ ఈవెంట్ లో అయితే తాను మొత్తం 150 మంది పిల్లలను దత్తత తీసుకుంటున్నట్టుగా ఓ అద్భుతమైన మూవ్ ని అనౌన్స్ చేసాడు. అయితే లారెన్స్ ఇది వరకే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. అలా ఈ 150 మంది అనాథ పిల్లలను చేర్చుకొని వారి చదువు భాద్యతలు తీసుకుంటున్నానని అనౌన్స్ చేసాక ఈ అంశంపై తాజాగా మరో అనౌన్సమెంట్ తాను చేసాడు. అయితే ఆరోజు తాను ఈ పోస్ట్ పెట్టిన తర్వాత మరింత మంది వారి కష్టాలను విన్నవించేందుకు వస్తున్నారని. అయితే ఖచ్చితంగా ఎవరికి నిజంగా సాయం అవసరమో వారిని తప్పకుండా ఆదుకుంటానని నేనే స్వయంగా మీ ఇంటి దగ్గరకి వస్తానని మీరు నా వద్దకి రావాల్సిన అవసరం లేదని విన్నవించుకున్నారు. దీనితో లారెన్స్ తీసుకున్న ఈ గెస్చర్ తో మరింతమంది అభినందనలు తెలుపుతున్నారు.

## "అజిత్ 62" పై సాలిడ్ అప్డేట్ రాబోతోందా.!



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ రీసెంట్ గానే తన కెరీర్ లో మరో బిగ్గెస్ట్ హిట్ "తునీవు" ను అందుకున్న సంగతి తెలిసిందే. దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రం ఈ ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ కాగా భారీ హిట్ అయ్యింది. అయితే ఈ చిత్రం తర్వాత అజిత్ కెరీర్ లో 62వ సినిమాని భారీ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ వారు టేకప్ చేయగా ఈ చిత్రంపై అయితే ఫైనల్ గా బిగ్గెస్ట్ అప్డేట్ ఇపుడు రాబోతున్నట్టుగా తెలుస్తుంది. రేపు మే 1 థలా బర్త్ డే కావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఈరోజు సాయంత్రం గాని రాత్రికి గాని ఈ సినిమా టైటిల్ అనౌన్స్ కానున్నట్టుగా తెలుస్తుంది. మరి ఇదే నిజం అయితే అజిత్ ఫ్యాన్స్ కి మంచి గిఫ్ట్ దొరికినట్టే అని చెప్పాలి. ఇక అలాగే ఈ అప్డేట్ తోనే దర్శకుడు ఎవరు అనేది కూడా క్లియర్ అయిపోనుంది. ఇక ఈ భారీ సినిమాకి అనిరుద్ వర్క్ చేయనున్నాడు.

## రెండు రోజుల్లో తారక్ 30 యాక్షన్ ముగింపు!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ 30వ చిత్రం కొరటాల శివ దర్శకత్వంలో శర వేగంగా షూటింగ్ జరుపుకుంటోన్న సంగతి తెలిసిందే. కొన్ని రోజుల క్రితం నుంచి హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో చిత్రీకరణ జరుగు తోంది. దీనిలో భాగంగా బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్-తారక్ మధ్య భారీ పోరాట సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ ఫైట్ సీన్ కోసం ప్రత్యేకంగా ఓ భారీ రైల్ సెట్ ని నిర్మించారు. అందుకోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసారు. ఆ సెట్ లో నే నిర్విరామంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా షూట్ కి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. మరో రెండు ఈ రోజుల్లో ఈ పోరాట సన్నివేశాల చిత్రీకరణ ముగుస్తుందని చిత్ర బృందం రివీల్ చేసింది. అటుపై అదే స్టుడియో లో మరికొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించ నున్నట్లు సమాచా రం. ఈ షెడ్యూల్ కొనసాగింపులో భాగంగానే చిత్రీకరణ ఉ ంటుందని తెలుస్తోంది. తారక్ తో పాటు జాన్వీకపూర్ పై కూడా కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ షెడ్యూల్ పూర్తయిన వెంటనే విదేశాలు వెళ్లనున్నట్లు సమాచారం. కీలక మైన నటీనటులు మాత్రమే విదేశాలు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. విస్మరణకు గురైన ఓ తీరప్రాంతం నేపథ్యంలో సాగే చిత్రమిది. ఇప్పటికే ఎన్టీఆర్ మాస్ లుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే అంచనాలు ఆకాశాన్నంటడం మొదలైంది. టీజర్..ట్రైలర్ రిలీజ్ అయితే అంచనాలు రెట్టింపు అవ్వడం ఖాయం.


అలాగే జాన్వీ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని తెలుస్తోంది. ఎంతో మంది నాయికలు ఉన్నా ఏరికోరి మరీ జాన్వీని ఈ సినిమా కోసం తీసుకొచ్చారు. సాధారణంగా కొరటాల సినిమాల్లో హీరోయిన్ల పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యత ఉ ంటుంది. కేవలం పాటలకు ..గ్లామర్ సన్నివేశాలకే పరిమితం కాకుండా కథలో భాగంగానే పాత్రలు వచ్చేలా తీర్చి దిద్దడం కొరటాల ప్రత్యేకత. ఈ నేపథ్యంలో జాన్వీ కపూర్ పాత్రపై ఆసక్తి రెట్టింపు అవుతుంది.

## మాళవిక సాఫ్ట్ అయినా..ఆలోచనలు మాత్రం మాస్!



మాలీవుడ్ బ్యూటీ మాళవిక నాయర్ టాలీవుడ్ కి సుపరిచితమే. -ఎవడే సుబ్రమణ్యం- సినిమాతో లాంచ్ అయిన అమ్మడు అటుపై కొన్ని సినిమాల్లో నటించింది. విజయాలు ఉన్నా లేకపోయినా అవకాశాలు మాత్రం బాగానే అంది పుచ్చుకుంటుంది. అందం.. అభినయం గల నాయిక. చూడటానికి ఎంతో సాఫ్ట్ గానూ కనిపిస్తుంది. మరి ఈ బ్యూటీ మనసులో అన్నీ మాస్ ఆలోచనలే ఉన్నాయా? అంటే అవుననే తెలుస్తోంది. చూడటానికి మాళవిక సాఫ్ట్ గా ఉన్నా..లోపల అంతా ఊర మాస్ లెక్క. డీసెంట్ పాత్రలు పోషించడం కంటే యాక్షన్ నేపథ్యం గల సినిమాలు చేయడం అంటే ఎక్కువ ఇష్టం అంటుంది. దర్శకులు అలాంటి అవకాశాలతో ముందుకొస్తే ఎలాంటి మొహమాటం లేకుండా ఎస్ చెప్పేస్తుందిట. తన దగ్గరకు ప్రతీ దర్శకుడు తనలో బ్యూటీని చూసి కొన్ని రకమైన పాత్రలకే పరిచయం చేస్తున్నట్లు చెప్పుకోచ్చింది. అలా కాకుండా తనలో మాస్ కోణాన్ని కూడా చూసి ఆ రకమైన పాత్రలతో వస్తే మరింత సంతోషిస్తానని అంటుంది. యాక్షన్ సినిమాలు చేయడం తనకి ఓ డ్రీమ్ గా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం నటిస్తోన్న డెవిల్ సినిమాలో ఆ రకమైన పాత్ర పోషిస్తున్నట్లు తెలిపింది. అలాగే సినమా ఫలితాలు ఎలాంటి ప్రభావం చూపిస్తాయని ప్రశ్నిస్తే.. కొన్ని విషయాలు మన చేతుల్లో ఉండవు. కథలు ఎంపిక చేసుకోవడం..పాత్రలకు తగట్టు నటించడం వంటివి మన నియంత్రణలోనే ఉంటాయి. కానీ ఫలితాలు అన్నిసార్లు మనకు అనుకూలంగా రావు. దాన్నివ్యక్తిగతంగా మాత్రం తీసుకోను. చూట్టూ వాతావరణంలో మార్పులు కనిపిస్తాయి. విజయాలు వచ్చినప్పుడు ఒకలా మాట్లాడుతారు. పరాజయాలు ఎదురైనప్పుడు మరోలా స్పందిస్తుంటారు. ఎదుట వారు ఎలా ఉన్నా మనమేంటి? అన్నది మన అంతరాత్మకి తెలుసు. కాబట్టి అలాంటి వాటి గురించి పెద్దగా ఆలోచించాల్సిన పనిలేదని తెలిపింది. తాజాగా ఈ బ్యూటీ నటించిన అన్ని మంచి శకునాలే సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో సంతోశ్ శోభన్ హీరోగా నటించగా నందిని రెడ్డి దర్శకత్వం వహించారు.

## సింగం తెరంతా కలర్ ఫుల్ గా ఉందే!





బాలీవుడ్ సక్సెస్ ఫుల్ సింగం ఫ్రాంచైజీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అజయ్ దేవగణ్ కథా నాయకుడిగా రోహిత్ శెట్టి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫ్రాంచైజీకి హిందీ మార్కెట్ లో అసాధారణమైన క్రేజ్ ఉంది. ఇప్పటివరకూ రిలీజ్ అన్ని చిత్రాలు బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో షేక్ చేసాయి. కాప్ యూనివర్శల్ భాగంగా మళ్లీ సింగం ఎగైన్ అంటూ మళ్లీ ఈ ద్వయం రంగం సిద్దం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ముగింపులో సింగం ఎగైన్ సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలో సినిమా గురించి లీక్ అయ్యే ఒక్కో అప్ డేట్ అంతకంతకు ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి. సింగం ఎగైన్ లో ఈ సారి తెరంతా రంగుల మయం కానుందని తెలుస్తోంది. ఇప్పటికే అజయ్ దేవగణ్ సరసన ఓ స్టార్ హీరోయిన్ ని ఎంపిక చేసే పనిలో ఉన్నారు. అదీ కాక ఇంకా మరింత మంది నాయికల్ని ఈ సిరీస్ లోకి తీసుకొస్తున్నారు. దీపికా పదుకొణే ని ఓ కీలక పాత్రకి సంబంధించి ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తి చేసారు. ఇంత పెద్ద హీరోయిన్ తీసుకొచ్చా రంటే? సినిమాలో ఆమె పాత్ర పవర్ ఫుల్ గా ఉంటుందన్నది గెస్ చేయొచ్చు. దీపిక ఎంట్రీతోనే సింగంకి అదనపు హంగులు యాడ్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా మరో స్టార్ హీరోయిన్ ని తెరపైకి తెస్తున్నారు. కరీనా కపూర్ కూడా సినిమాలో భాగమవుతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. మరో కీలక మైన పాత్రలో ఆమెని దించాలని దర్శకుడు భావిస్తున్నాడుట. ఇదే సిరీస్ లో వచ్చిన సింగం రిటర్న్స్ లో ఇప్పటికే కరీనా నటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి సెంటిమెంట్ గా ఆ భామని రంగంలోకి దించుతున్నట్లు తెలుస్తోంది. ఇక మెయిన్ లీడ్ రేసులో ఎంత మంది భామలు పోటీలో ఉన్నారో చూడాలి. కీలక పాత్రలకే స్టార్ హీరోయిన్లనే దించుతున్నారంటే? అజయ్ సరసన భామ అంటే అంతకు మించి ఉండేలా ప్లాన్ చేసే అవకాశం ఉంది. మొత్తంగా సింగం ఎగైన్ తెరంతా రంగులమయం అవ్వడం ఖాయంగా కనిపిస్తుంది.

## "డీజే" వసూళ్లపై అసలు క్లారిటీ ఇచ్చిన దిల్ రాజు.!




ఇప్పుడు ఐకాన్ స్టార్ గా పాన్ ఇండియా వైడ్ మంచి క్రేజ్ తెచ్చుకున్న అల్లు అర్జున్ స్టైలిష్ స్టార్ గా చేసిన ఎన్నో సినిమాలు తన కెరీర్ లో మంచి హిట్స్ గా నిలిచాయి. మరి ఆ చిత్రాల్లో దర్శకుడు హరీష్ శంకర్ తో చేసిన ఇంట్రెస్టింగ్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "డీజే" కూడా ఒకటి. మరి ఈ చిత్రం విషయంలో అయితే అప్పట్లో చాలానే కాంట్రవర్సీలు ఎదురు కావాల్సి వచ్చింది. సినిమాలో పాటలు నుంచి రిలీజ్ అయ్యాక వసూళ్ల విషయంలో కూడా చాలానే రచ్చ నడిచింది. అయితే వసూళ్ల విషయంలో దిల్ రాజు లేటెస్ట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ లో క్లారిటీ గా అంతా చెప్పేసారు. తాను తన సినిమాలకి పెద్దగా కలెక్షన్స్ పోస్టర్స్ అనౌన్స్ చేయనని కానీ డీజే చిత్రానికి చేయడంతో అంతా చాలా గందరగోళంగా మారింది అని. అయితే డీజే చిత్రానికి నిజంగానే 100 కోట్లు వచ్చాయి కాబట్టే 100 కోట్ల పోస్టర్ వేశామని అందులో ఎలాంటి అబద్ధం లేదని క్లియర్ కట్ గా చెప్పేసారు. దీనితో అయితే డీజే చిత్రానికి వచ్చిన అనౌన్స్ చేసిన వసూళ్ళలో ఎలాంటి అబద్ధం లేదని అందరికీ కన్ఫర్మ్ అయ్యింది.



# గుంటూరులో డ్రగ్స్ మాఫియా



గుంటూరు, ఏప్రిల్ 30:ఉగ్రవాద సంస్థలు తమ సభ్యులకు ఉత్ప్రేరకంగా వాడే మాదకద్రవ్యాలు మందుల రూపంలో పల్నాడు నుంచి సప్లై అవుతున్నాయని పోలీసులు గుర్తించారు. ఈ ఉత్ప్రేరకం మందులను నర్సారావుపేట ప్రాంతంలో ఉన్న ఫార్మసీ కంపెనీలో తయారు చేస్తున్నట్లు నిర్ధారించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంగా భారీ ఎత్తున జరుగుతున్న ట్రెమడాల్ ట్యాబ్లెట్ల అక్రమ రవాణా గుట్టురట్టయింది. ఇప్పటికే కొన్ని వందల కోట్లలో ట్యాబ్లెట్లను అక్రమ రవాణా చేసినట్లు గుర్తించారు. ఉగ్రవాద సంస్థలు ఐసీస్, ఆఫ్రికా ప్రాంతంలోని బోకోహరమ్ లాంటి సంస్థలు ఈ మందులను విరివిగా ఆర్డర్ చేస్తూ ఉంటాయి. ఈ ఉగ్రవాద సంస్థలు తమ సభ్యులు అలసిపోకుండా నిరాటంకంగా పనిచేసేందుకు.. విధ్వంసాలకు ఒడిగట్టేందుకు ఈ ట్రెమాడాల్ డ్రగ్ టాబ్లెట్ రూపంలో తీసుకుంటారు. నొప్పుల నివారణ కోసం సూక్ష్మ మోతాదులో వాడేందుకు కేంద్ర ప్రభుత్వం చాలా కఠినమైన ఆంక్షలతో ఈ కాంబినేషన్ తో టాబ్లెట్ తయారీకి అనుమతి ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కాంబినేషన్ లో మాత్రమే తయారు చేయవలసి ఉంటుంది. ట్రెమాడాల్ మాదక ద్రవ్యంగా ఎక్కువగా ఉపయోగిస్తాన్నారని ప్రభుత్వం ఆక్షలు పెట్టింది. ఈ మందు వాడటం వల్ల నాడీ వ్యవస్థపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతోంది. విపరీతంగా ఉత్పేరితం పొంది విధ్వంసకర కార్యకలాపాలకు పూనుకుని భయేత్పతాన్ని సృష్టించేందు పనిచేస్తోంది. గత ఫిబ్రవరిలో అనుమతుల్లేని రూ.21 కోట్ల విలువైన పది లక్షల ట్రెమడాల్ ట్యాబ్లెట్లను సూడాన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇప్పటి వరకు మూడున్నర కోట్ల ట్రెమడాల్ ట్యాబ్లెట్లను అక్రమ రవాణా చేసినట్లుగా విచారణలో గుర్తించిన ముంబై కస్టమ్స్ అధికారులు... ట్యాబ్లెట్లను ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న సేఫ్ ఫార్మా కంపెనీలో తయారైనట్లు నిర్ధారణ చేశారు. సేఫ్ ఫార్మా కంపెనీ డైరెక్టర్ సనగల శ్రీధర్ రెడ్డిని అరెస్ట్ చేసిన ముంబయి కస్టమ్స్ అధికారులు విచారణ చేపట్టారు. 2019లో సేఫ్ ఫార్మా కంపెనీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసిన శ్రీధర్ రెడ్డి, సేఫ్ ఫార్మా కంపెనీ డైరెక్టర్ లుగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, ఇప్పటికే కొన్ని వందల కోట్ల రూపాయల ట్రెమడాల్ ట్యాబ్లెట్లను విదేశాలకు సరఫరా చేసినట్లుగా ముంబయి కస్టమ్స్ అధికారులు గుర్తించారు. కరోనా సమయంలో రెండు వందల కోట్ల విలువైన ట్యాబ్లెట్లను విదేశాలకు సేఫ్ ఫార్మా కంపెనీ సరఫరా చేసినట్లు సమాచారం. సేఫ్ పార్మా కంపెనీని పరిశీలించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవిందబాబు.. ఈ సందర్భంలో అరవిందబాబు మాట్లాడుతూ...మాదక ద్రవ్యాల తయారీకి పాల్పడిన నిందితులు నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి అనుచరులేనని చదలవాడ అరవిందబాబు ఆరోపణ చేశారు. సేఫ్ ఫార్మా ఆగడాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవింద బాబు డిమాండ్ చేశారు. గుంటూరును వైసీపీ నేతలు డ్రగ్స్ కు అడ్డాగా మార్చారని ఆరోపించారు. నిందితులకు కఠిన శిక్షలు వేయాలని, ఈ వ్యవహారంలో ఉన్న అందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# ఫ్లోటింగ్ జెట్టీతో గంగపుత్రులు...వెలుగురేఖలు


విజయనగరం, ఏప్రిల్ 30:విజయనగరం గంగపుత్రుల జీవితాల్లో వెలుగురేఖలు విచ్చుకోనున్నాయి. ఆధునిక వసతులను సమకూర్చడం ద్వారా, మత్స్యకారుల జీవన భృతికి భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వీటిలో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణం మలుపుగా చెప్పవచ్చు. సుమారు రూ.23.73 కోట్ల ఖర్చుతో విజయనగరం జిల్లా పూసపాటి రేగ మండలం చింతపల్లి వద్ద నిర్మితమయ్యే ఈ ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులను, మే 3వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభిస్తారు. ఈ జెట్టీ నిర్మాణం పూర్తయితే మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుండా, నాణ్యమైన మత్స్య ఉత్పత్తులు జిల్లా ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. పర్యాటక పరంగా కూడా చింతపల్లి ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. విజయనగరం జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో, పూసపాటిరేగ మండలంలోని చింతపల్లి సముద్ర తీరం వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్ (ఫ్లోటింగ్ జెట్టీ)ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ఇప్పటికే ఆరు ఎకరాల స్థలాన్ని గుర్తించారు. చింతపల్లితోపాటు చుట్టుప్రక్కల ప్రాంతంలోని తిప్పలవలన, మద్దూరు, కొత్తూరు, బర్రిపేట, నీలగెడ్డపేట, తమ్మయ్యపాలెం, పులిగెడ్డపాలెం, పతివాడ బర్రిపేట తదితర చోట్ల 16 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఉన్నాయి. వీటిలో అతిపెద్దదైన చింతపల్లి వద్ద ఈ ఫ్లోటింగ్ జెట్టీని నిర్మించాలని నిర్ణయించారు. దీనికి సుమారుగా రూ.23.73కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. విజయనగరం జిల్లాలో సుమారు 21.44 కిలోమీటర్ల మేర సముద్ర తీరం ఉంది. చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణం వల్ల సుమారు 4వేల మత్స్యకార కుటుంబాల్లోని 20 వేలమందికి మేలు జరుగుతుంది. జిల్లాలో గుర్తించబడిన 711 మోటరైజ్‌డ్ ఫిషింగ్ బోట్లు, 417 సంప్రదాయ పడవలు ఉన్నాయి. ఒక్క చింతపల్లి ప్రాంతంలోనే 487 మోటరైజ్‌డ్ ఫిషింగ్ క్రాఫ్ట్స్, 361 సంప్రదాయ పిషింగ్ బోట్లు ఉన్నాయి. రాష్ట్రంలో పూడిమడక తరువాత, చింతపల్లే రెండో పెద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌గా చెప్పవచ్చు. ఇక్కడ జెట్టీ నిర్మాణం వల్ల మత్స్యకారులు నిర్భయంగా సముద్రంలోకి వెళ్లే అవకాశం లభిస్తుంది. రాత్రి పగలూ చేపల వేటకు వెళ్లొచ్చు. మత్స్యకారులు తాము వేటాడిన చేపలను సులువుగా ఒడ్డుకు చేర్చడానికి వీలు అవుతుంది. మేలైన మత్స్య ఉత్పత్తులు ప్రజలకు సరఫరా అవుతాయి. తుఫాన్లు లాంటి సమయంలో జెట్టీ వల్ల మత్స్యకారుల పడవలకు రక్షణ లభిస్తుంది. లంగరు వేసుకోవడం సులువు అవుతుంది. సముద్ర తీరం నుంచి కెరటాలను దాటుకొని సముద్రంలోకి ప్రవేశించడం అత్యంత ప్రమాదకరమైన ప్రక్రియ. అందుకే కెరటాలు దాటి వెళ్లడం పునర్‌జన్మతో పోలుస్తారు. ఈ సమయంలోనే ఎక్కువమంది మత్స్యకారులు ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతుంటారు. దీనికి భయపడి చాలామంది మత్స్యకారులు తమ వృత్తిని వదిలిపెట్టడం లేదా, జెట్టీ ఉన్న ప్రాంతానికి వలస వెళ్లిపోవడం జరుగుతోంది. విజయనగరం జిల్లాలో చేపలవేటలో అత్యంత నైపుణ్యం ఉన్న మత్స్యకారులు ఉన్నారు. వీరి నైపుణ్యానికి గొప్ప గుర్తింపు ఉంది. దేశంలో ఏ రాష్ట్రంలోకి వెళ్లినా, విజయనగరం జిల్లాకు చెందిన మత్స్యకారులు కనిపిస్తారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో పనిచేస్తున్న బోటు డ్రైవర్లలో సగం మంది విజయనగరం జిల్లాకు చెందినవారే కావడం గమనార్హం. జెట్టీ నిర్మాణం వల్ల వీరంతా తమ ప్రాంతాలకు తిరిగివచ్చి, ఇక్కడే తమ కులవృత్తిని నిర్వహించుకొనే అవకాశం లభిస్తుంది. తద్వారా పురుష?లతోపాటు మత్స్యకార మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు రెట్టింపవుతాయి. చింతపల్లిలో జెట్టీ నిర్మాణం జరిగితే, పర్యాటక పరంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఇప్పటికే చింతపల్లి బీచ్ జిల్లాలో ఏకైక సముద్రతీర సందర్శనీయ ప్రాంతంగా ఉంది. చింతపల్లి లైట్ హౌస్ కూడా నిత్యం సందర్శకులను ఆకర్షిస్తుంటుంది. ఇక్కడి కొండ సుమారు ఐదు కిలోమీటర్ల మేర సముద్రంలోకి పొడుచుకుపోయి ఉంటుంది. ఈ ప్రాంతంలో వందేళ్ల క్రితం మునిగిపోయిన పడవ అవశేషాలు ఇప్పటికీ కనబడతాయని మత్స్యకారులు చెబుతారు. పర్యాటక ప్రదేశంగా ఈ కొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు. అలాగే స్కూబా డైవింగ్ కు కూడా ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. భోగాపురం విమానాశ్రయానికి దగ్గర ప్రాంతం కావడంతో, జాతీయ రహదారి కూడా సమీపంలోనే ఉండటంతో, పర్యాటక కోణంలో కూడా చింతపల్లి బీచ్‌కు గొప్ప భవిష్యత్తు ఉందని చెప్పవచ్చు. విజయనగరం జిల్లాలో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణం నిజంగా అద్భుతమైన ఆలోచన. ఇందుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిని జీవితాంతం రుణపడి ఉంటాం. ఈ జెట్టీ నిర్మాణం వల్ల మత్స్యకారుల బతుకులు మారతాయి. మా ప్రాణాలకు రక్షణ లభిస్తుంది. ఉపాధి అవకాశాలు ఎన్నోరెట్లు పెరుగుతాయి. దశలవారీగా ఇక్కడ ఫిషింగ్ హార్బర్‌ను నిర్మిస్తే, మరింత ప్రయోజనం చేకూరుతుంది.

# కేఏ పాల్ లింక్ ఏమిటీ..?

కాకినాడ, ఏప్రిల్ 30:ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేశారు. కేఏ పాల్ అమరావతిలో మాట్లాడుతూ.. ప్రజాశాంతి పార్టీ గుంటూరు జిల్లా కమిటీ ఏర్పాటు చేశామని, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది ఆన్‌లైన్‌లో ప్రజాశాంతి పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ప్రతి గ్రామానికి సర్పంచ్ ద్వారా కోటి రూపాయలు ఇస్తానని ఈ సందర్భంగా చెప్పారు. ఐదు సంవత్సరాలలో రాజధాని ఎందుకు కట్టలేదని చంద్రబాబును కేఏ పాల్ ప్రశ్నించారు. చంద్రబాబు 5 లక్షల కోట్లు, జగన్ నాలుగు లక్షల కోట్లు అప్పులు చేసారు. పవన్ కళ్యాణ్ డ్యాన్స్ వేస్తే రాష్ట్రంలో అప్పులు తీరుతాయా అని అడిగారు.కేంద్ర ప్రభుత్వం తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తోందని కేఏ పాల్ ఆరోపించారు. ఛారిటీ డబ్బు ఒక్క రూపాయి కూడా పార్టీకి వాడటం లేదన్నారు పాల్. కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా స్టీల్ ప్లాంట్‌లో పని చేస్తున్న 44 వేలమంది ఉద్యోగులు రోడ్డున పడతారు. నన్ను స్టీల్ ప్లాంట్‌లో కి రానివ్వకుండా అడ్డుకుంటున్నారు. విశాఖ ఉక్కును కాపాడేందుకు తన ప్రాణాలు అయినా పణంగా పెడతాను అన్నారు. మరోవైపు విశాఖ ఉక్కు ప్రవేటికరణకు వ్యతిరేకంగా పిల్ దాఖలు చేశానని తెలిపిన పాల్ గతంలో వేసిన పిల్ కు ఈ పిల్ కు సంబంధం లేదన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం భూములు ఇచ్చిన రైతులను కూడా పరిగణలోకి తీసుకోవాలని నేను కోర్టు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.అలాగే అక్కడి ఉద్యోగులు షేర్ హోల్డర్స్ కాకూడదని యజమనులు భాగస్వాములు కావాలని అన్నారు. తాను కోర్టులో న్యాయ పోరాటం చేసిన అన్ని కేసుల్లో విజయం సాధించానని గుర్తు చేశారు. అందుకే ఈ స్టీల్ ప్లాంట్ పిటీషన్ పై కూడా విజయం సాధిస్తానని పాల్ ధీమా వ్యక్తంచేశారు. 3 లక్షల కోట్ల రూపాయల స్టీల్ ప్లాంట్ ను కేవలం 3 వేల కొట్ల రూపాయలకు అమ్మాలని చూస్తుండడం దారుణమన్నారు.



















Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com